

మరో 10 కరోనా కేసులు



విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రతిరోజూ కొత్తగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. సోమవారం మరో పది మందికి కరోనా వైరస్ సోకినట్టు నిర్ధారణ అయ్యింది. వీటితో మొత్తం కేసుల సంఖ్య 38కి చేరింది. అందులో ప్రస్తుతం 25 మంది చికిత్స పొందుతున్నారు. ఇరవై మంది హోమ్ ఐసోలేషన్‌లో, ఐదుగురు ఆస్పత్రిలో ఉన్నారు. కొవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మార్కెట్లు, రద్దీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు మాస్క్‌లు ధరించాలని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని కోరుతున్నారు.

ఇసుక అమ్మకాలు బంద్

ముడసర్లోవలో డిపో ఎత్తివేత

- ఆ స్థలాన్ని రైల్వేకు కేటాయించిన అధికారులు
- ఇసుక లేకపోవడంతో ఖాళీగా ఉన్న భీమిలి డిపో
- ప్రైవేటు వ్యాపారుల వద్ద కొనుగోలు చేసుకుంటున్న ఇళ్ల నిర్మాణదారులు
- శ్రీకాకుళం నుంచి తెచ్చుకుంటున్న బిల్డర్లు
- ఇసుక అమ్మకాలు లేకపోయినా ఆ పత్రికకు ప్రతి ఆదివారం ప్రకటనలు జారీ



రైల్వేకు కేటాయించిన ముడసర్లోవలోని ఇసుక డిపో స్థలం

విశాఖపట్నం/ఆరిలోవ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్రంలో అత్యధికంగా నిర్మాణ పనులు జరిగే విశాఖలో ఇసుక విక్రయాలు ప్రభుత్వపరంగా రెండు నెలలుగా నిలిచిపోయాయి. నగరంలోని ముడసర్లోవలో నాలుగేళ్ల క్రితం ఏర్పాటుచేసిన ఇసుక డిపోను పూర్తిగా ఎత్తివేశారు. డిపో నిర్వహించే స్థలాన్ని రైల్వే జోనల్ కార్యాలయం ఏర్పాటుకు జీవీఎంసీ అప్పగించినట్టు తెలిసింది. ఇంకా భీమిలిలో ఉన్న డిపోకు తాళం పడింది. గాజువాక సమీపాన లంకెలపాలెంలో గల డిపోను అనకాపల్లి జిల్లాకు గనుల శాఖ కేటాయించింది. దీంతో ప్రస్తుతానికి నగరంలో ఇసుక అమ్మకాలకు స్వస్తి చెప్పింది. అయితే ఇసుక అమ్మకాలు అయితే నిలిపివేశారు గానీ ప్రతి ఆదివారం సొంత పత్రికకు ఇసుక రేట్లు తెలియజేస్తూ ఇచ్చే ప్రకటన (యాడ్)ను మాత్రం ఆపలేదు. ప్రభుత్వ నిర్ణయంతో నగరంలో ఇళ్ల నిర్మాణదారులు ప్రైవేటు వ్యాపారుల నుంచి ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుక అమ్మకాల బాధ్యతను ఏపీఎండీసీకి అప్పగించింది. ఇందుకోసం నగర పరిధిలో ముడసర్లోవ, లంకెలపాలెం, భీమిలితో పాటు ఉమ్మడి జిల్లాలో నక్కపల్లి, అచ్యుతాపురం, నర్సీపట్నం, చోడవరం తదితర ప్రాంతాల్లో దశలవారీగా డిపోలు ఏర్పాటుచేసింది. ఏడాది తరువాత ఇసుక అమ్మకాలను జయప్రకాష్ పవర్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు కట్టబెట్టింది. ఆ సంస్థతో ఒప్పందం 2023 అక్టోబరు నెలాఖరుతో ముగియడంతో ఇసుక అమ్మకాలు నిలిచిపోయాయి. డిపోల్లో ఉన్న ఇసుకను గృహ నిర్మాణ లబ్ధిదారులకు సరఫరా చేశారు. అప్పటి నుంచి నగరంలో కొద్దిపాటి నిర్మాణాలు చేపట్టే వ్యక్తులు ప్రైవేటు వ్యాపారుల నుంచి టన్ను రూ.1,000 నుంచి రూ.1,200 వంతున కొనుగోలు చేస్తున్నారు. అయితే ఇసుక తవ్వకాలు, అమ్మకాలను కొత్తగా ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కు ప్రభుత్వం అప్పగించింది. దీంతో రాజమండ్రి నుంచి రెండు, మూడు రోజులుగా లంకెలపాలెం డిపోకు ఇసుక వస్తుండడంతో ఆదివారం నాటికి స్టాకు ఐదు వేల టన్నులకు చేరింది. లంకెలపాలెంలో ఇంకా అమ్మకాలు ప్రారంభించలేదు. ఈ వారంలో గనుల శాఖ అనుమతి ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. కాగా నగరంలోని ముడసర్లోవ డిపో ప్రాంతాన్ని రైల్వేకు అప్పగించడంతో సంబంధిత అధికారులు అక్కడ పనులు ప్రారంభించారు. జిల్లాలో మిగిలిన ఏకైక డిపో భీమిలిలో ఇసుక నిల్వలు లేవు. నగరంలో భారీ ... మిగతా 6వ పేజీలో

తెగ తాగేశారు

మద్యం అమ్మకాలకు న్యూ ఇయర్ కిక్

- ఆదివారం ఒక్కరోజే రూ.10.61 కోట్ల అమ్మకాలు
- శనివారం రూ.ఎనిమిది కోట్లు
- సాధారణ రోజుల్లో రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకూ విక్రయాలు



ఆదివారం రాత్రి వైన్‌షాపు వద్ద మందుబాబులు

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి):

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు జరిగాయి. సాధారణ రోజులతో పోలిస్తే డిసెంబరు 31వ తేదీన దాదాపు వంద శాతం అధికంగా అమ్మకాలు సాగాయంటే మందుబాబులు ఎంత తాగారో అర్థం చేసుకోవచ్చు.

నగరంతో పాటు జిల్లాలోని ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో 138 మద్యం దుకాణాలు, 118 బార్లు ఉన్నాయి. నూతన సంవత్సరం వేడుకల పేరుతో ప్రభుత్వం డిసెంబరు 31వ తేదీన మద్యం అమ్మకాలకు నిబంధనలు సడలించింది. ఆదివారం అర్ధరాత్రి వరకు మద్యం విక్రయించడానికి అనుమతి ఇస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. నిబంధనల ప్రకారం మద్యం షాపులను రాత్రి తొమ్మిది గంటలకల్లా మూసేయాలి. కానీ ఆది, సోమవారాలు అర్ధరాత్రి 12 గంటల వరకు పొడిగించింది. బార్ అండ్ ... మిగతా 6వ పేజీలో



భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

- 360 కేసులు నమోదు
- అపరిమిత వేగంతో వాహనాలు నడిపిన 350 మంది యువకులకు కౌన్సెలింగ్

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడు కల వేళ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారు జాము వరకూ ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగాలకు చెందిన పోలీసులు వేర్వేరుగా బృందాలుగా ఏర్పడి నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులు 260 మందిపై, శాంతి, భద్రతల విభాగానికి చెందిన పోలీసులు 100 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదుచేశారు. వీరంతా కోర్టులో హాజరై జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. దువ్వాడ, పెందుర్తి ప్రాంతాల్లో భారీగా కేసులు నమోదయ్యాయి. అలాగే, బీచ్‌రోడ్డు, ద్వారకానగర్, జాతీయ రహదారిపై అపరిమిత వేగంతో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న సుమారు 350 మంది యువకులను పోలీసులు పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు.

కైలాసగిరిపై అడ్వెంచర్ స్పోర్ట్స్



- కేరళ తరహాలో స్కై గ్లాస్ బ్రిడ్జి
- జిప్ లైనర్, స్కై సైక్లింగ్ కూడా...
- టెండర్లు ఆహ్వానించిన వీఎంఆర్‌డీఏ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

కైలాసగిరిపై అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయడానికి విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) సన్నాహాలు చేస్తోంది. కేరళలోని ఇరుక్కి జిల్లాలో కొద్ది నెలల క్రితం 'వాగమన్' పేరుతో ఆకాశంలో అద్దాల వంతెన (స్కై గ్లాస్ బ్రిడ్జ్) నిర్మించారు. కొండ పై నుంచి లోయలోకి స్టీల్‌తో ఒక వంతెన నిర్మించి, దానికి అద్దాలు ఏర్పాటుచేశారు. పర్యాటకులు ఆ వంతెన చివరి వరకు వెళితే...కిందన పెద్ద పెద్ద పచ్చని లోయలు, ఆహ్లాదకరమైన వాతావరణం వారిని అబ్బుర పరుస్తాయి. అది అందరినీ బాగా ఆకర్షిస్తోంది. దీని నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల వరకు ఖర్చు చేశారు. నిర్మాణంలో 35 టన్నుల స్టీల్, 40 మిల్లీమీటర్ల మందంతో ఐదు లేయర్ల అద్దాలను వినియోగించారు. ఓ ప్రైవేటు సంస్థే దీనిని నిర్మించి నిర్వహిస్తోంది. దానిని ఇటీవల చూసొచ్చిన అధికారుల బృందం అటువంటిదే కైలాసగిరిపై ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. దీంతో పాటు కైలాసగిరిపై జిప్ లైనర్, స్కై సైక్లింగ్ వంటివి కూడా చేపట్టాలని భావిస్తున్నారు. వీటన్నింటికి కలిపి రెండు రోజుల క్రితం టెండర్లను ఆహ్వానించారు. ప్రైవేటు సంస్థే ప్రాజెక్టులను నిర్మించి, అభివృద్ధి చేసి, నిర్వహించేలా, ఆదాయంలో కొంత వాటా వీఎంఆర్‌డీఏకి ఇచ్చేలా నిబంధనలు పెట్టారు. ఆ ప్రాజెక్టుకు అవసరమైన స్థలాన్ని మాత్రమే వీఎంఆర్‌డీఏ అందిస్తుంది. మిగిలినవన్నీ వారే సమకూర్చుకోవాలి. ఆదాయంలో కనీసం 25 శాతం ఇవ్వాలనే నిబంధన విధించారు. లక్ష రూపాయల ఆదాయం వచ్చిందంటే...అందులో 18 శాతం పన్నుగా ప్రభుత్వానికి చెల్లించాలి. వీఎంఆర్‌డీఏకి కనీసం 25 శాతం చెల్లించాలి. ఈ శాతాన్ని ఎవరు ఎక్కువ ఆఫర్ చేస్తే వారికే ప్రాజెక్టు ఇస్తారు. మిగిలిన మొత్తాన్ని పెట్టుబడి, నిర్వహణ, లాభం వంటివి ... మిగతా 6వ పేజీలో

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,
9985411639
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరును సంప్రదించగలరు.
9985411029



ఎంవీపీ కాలనీలోని డీఆర్‌డీఏ కార్యాలయం వద్ద రోడ్డుపై చెత్త

వీధులు చెత్తమయం

- విపరీతమైన దుర్గంధం
- ఎక్కడికక్కడ పేరుకుపోయిన కుప్పలు
- కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె
- నేటి నుంచి సమ్మెలో నీటి సరఫరా కార్మికులు

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి):

నగరంలో పారిశుధ్య కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వం సంఘాల నాయకులను మంగళవారం చర్చలకు రావాలని ఆహ్వానించింది. అయితే తమ డిమాండ్లపై అనుకూలమైన నిర్ణయాలు వచ్చేంత వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. జీవీఎంసీ పరిధిలో పారిశుధ్య పనుల కోసం 5,130 మంది సిబ్బంది ఉండగా...అందులో నాలుగు వేల మందికిపైగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు ఉన్నారు. వారంతా గత నెల 26 నుంచి (అంతకు ముందు రెండు రోజులు (24, 25) సెలవులు) సమ్మెలో పాల్గొంటున్నారు. అంటే దాదాపు తొమ్మిది రోజుల నుంచి వీధులు శుభ్రం చేయడం లేదు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించడం లేదు. దీంతో ప్రజలు చెత్తను తీసుకొచ్చి వీధుల్లో డంపర్ బిన్ల వద్ద పడేస్తున్నారు. వాటిని అలాగే వదిలేయడంతో వీధులన్నీ చెత్తమయమై కనిపిస్తున్నాయి. దీనికి తోడు కుక్కలు, ఆవులు చెత్తలో ఆహారం కోసం వెదుక్కుంటూ వాటిని మరింత చిందర వందర చేస్తున్నాయి. రెగ్యులర్ ... మిగతా 6వ పేజీలో

వీసీ అంటే అంత చులకనా!?

ఏయూలో ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్

- ఇప్పటివరకూ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.సమతకు సమాచారం ఇవ్వని అధికారులు
- ఆ నోట.. ఈనోట సమాచారం తెలుసుకుని సీరియస్ అయిన ఉప కులపతి



ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కె.సమత

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి):

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ నెల ఐదు నుంచి తొమ్మిదో తేదీ వరకు సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్ జరగబోతోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అయితే, ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించిన సమాచారం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.సమతకు ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది.

గడిచిన నెల రోజుల నుంచి అధికారులు ఫెస్టివల్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రిజిస్ట్రార్‌తోపాటు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ విజయమోహన్ పర్యవేక్షిస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో ఫెస్టివల్ ప్రారంభం కానుంది. కానీ, ఈ విషయాన్ని ఇప్పటివరకూ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.సమతకు తెలియజేయలేదు. ఆనోట, ఈ నోటా వర్సిటీలో నిర్వహిస్తున్న ఫెస్టివల్ గురించి తెలుసు కున్న వీసీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ విజయ్‌మోహన్‌ను పిలిచి ప్రశ్నించినట్టు తెలిసింది. వీసీగా ఉన్న తనకే యూత్ ఫెస్టివల్ గురించి తెలియకపోతే ఎలాగని నిలదీసినట్టు సమాచారం. వర్సిటీలో కీలక స్థానంలో ఉన్న తనకు తెలియకుండా ఎవరి ఆదేశాలతో ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారని ఆమె ఆగ్రహాన్ని వ్యక్తంచేసినట్టు చెబు తున్నారు. ఎవరెవరికో కాకుండా ఏదైనా ఉంటే నేరుగా తనకే చెప్పాలని ఆమె సూచించినట్టు తెలిసింది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై వర్సిటీలో జోరుగా చర్చ సాగుతోంది.

ఇన్‌చార్జి వీసీని పట్టించుకోని పలువురు అధికారులు

వర్సిటీలో కొంతమంది అధికారులు, సీనియర్ ప్రొఫెసర్లు ఏ విషయాన్నీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.సమత దృష్టికి తీసుకువెళ్లడం లేదన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికీ కొంతమంది తాజా మాజీ వీసీ నుంచే సలహాలు, సూచనలు స్వీకరిస్తుంటారని చెబుతున్నారు. ఓ అధికారి సూచనతోనే ... మిగతా 6వ పేజీలో

అంగన్‌వాడీల అలుపెరుగని పోరు

గడిచిన 21 రోజుల నుంచి సమ్మెలో ఉద్యోగులు

- విభిన్న రూపాల్లో నిరసన
- ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కోలాటం ఆడుతూ అంగన్‌వాడీల నిరసన

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి):

అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. గడిచిన 21 రోజుల నుంచి వేర్వేరు రూపాల్లో తమ నిరసన తెలియజేస్తున్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద వందలాది మంది దీక్షా శిబిరంలో కూర్చుంటున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రానున్న రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగ సంఘ నాయకులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకూ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఇవీ డిమాండ్లు

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలి. మినీ సెంటర్లను తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ సెంటర్లలో పనిచేసే వర్కర్లకు పదోన్నతులు కల్పించాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.ఐదు లక్షలకు పెంచాలి. పదవీ విరమణ సమయంలో ఉన్న వేతనంలో 50 శాతం పెన్షన్‌గా చెల్లించాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిబంధనలు రూపొందించాలి. రాజకీయ జోక్యం అరికట్టాలి. సర్వీసులో చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి. బీమాలు అమలు చేయాలి. ప్రభుత్వ ... మిగతా 6వ పేజీలో

దళితుల ప్రతిఘటనకు భీమా కోరేగావ్ ఘటన ప్రతీక



అంబేద్కర్ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న దళిత, ప్రజా సంఘాల నేతలు

డాబాగార్డెన్స్, జనవరి 1: మహారాష్ట్రలోని భీమా కోరేగావ్ యుద్ధం దళితుల ప్రతిఘటనా పోరాటానికి ప్రతీకగా నిలుస్తుందని దళిత, ప్రజా సంఘాల నేతలు అన్నారు. సోమవారం డాబాగార్డెన్స్ ఎల్ఐసీ బిల్డింగ్ దరి అంబేద్కర్ విగ్రహం వద్ద కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ విజయోత్సవ రోజు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. 201 ఏళ్ల కిందట మహారాష్ట్రలో పీష్వాల నిరంకుశ పాలనకు దళితులపై అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జనవరి 1న పీష్వాలను దళిత మహర్లు మట్టికరించారన్నారు. ఇది కుల బానిసత్వంపై తిరుగుబాటు అని తెలిపారు. అంటరానితనం, దళితులను మనుషులుగా చూడనిస్థితి, అణచివేతలు ఆనాటి సమాజంలో తీవ్రంగా ఉండేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేఎన్‌పీఎస్ ప్రతినిధి డెంకాడ ఆనంద్‌కుమార్, లలిత, కె.పద్మ, పరంధామయ్య అప్పారావు, బొడ్డు కల్యాణరావు, కె.చాన్నారావు, రాంప్రభు, విజ్ఞానంద్, సుగంధరత్నం, ధనరాజ్, జానకి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

మహారాణిపేట, జనవరి 1: పోలీసు కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘణంగా నిర్వహించారు. సోమవారం ఉదయం సిటీ ఆర్మడ్ రిజర్వ్ మైదానంలో కమిషనర్ రవిశంకర్ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీసీపీ కే శ్రీనివాసరావు కే ఆనందరెడ్డి, పల్లా వెంకటరత్నం, బీ లక్ష్మీనారాయణలతో పాటు ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

» కలెక్టర్ ఏ మల్లికార్జున

మహారాణిపేట, జనవరి 1: జిల్లా వ్యాప్తంగా మంగళవారంనుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. పట్టణ ప్రాంతాలు, అన్ని మండల్లాల్లో జూన్ 30 వ తేదీ వరకు చేపట్టే షెడ్యూల్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 605 చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటుచేయనున్నారు. పట్టణ ప్రాంతంలో 551 శిబిరాలు మండలాలలో 54 శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. మండలాల్లో మంగవారం, శుక్రవారంలో రెండు శిబిరాలు, పట్టణ ప్రాంతాల్లో బుధ, గురువారాలలో రెండుచోట్ల ఆరోగ్య శిబిరాలు కొనసాగిస్తారు. ప్రతి నెలా 100 ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరం వద్ద ఇద్దరు స్పెషలిస్టు వైద్యులతోపాటు నలుగురు వైద్యబృందంఉంటుందని కలెక్టర్ తెలిపారు. శిబిరాల వద్ద రిజిస్ట్రేషన్ హెల్ప్‌లైన్ కౌంటర్లు ఏర్పాటుచేస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో 72 రకాలు, మండల ప్రాంతంలో 92 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. 172 రకాల మందులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఆశ, ఏఎన్ఎంలు ఇంటింట ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఈసందర్భంగా సూచించారు.

అయోధ్య రాముని అక్షితలు పంపిణీ



అక్షితలు వితరణ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్

అక్కయ్యపాలెం, జనవరి 1: దక్షిణ నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్ కారాల మహేశ్ ఆధ్వర్యంలో 27వ వార్డు దొండపర్తిలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ బాల రాముని పూజ పవిత్ర అక్షితలు వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అక్షితలు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్వీఎస్ ప్రకాశ్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు ఎ.కుమార్‌రాజా, ఉపాధ్యక్షుడు నారాయణ, మహిళా నేతలు ఎ.శ్రీదేవి, జి.వరలక్ష్మి, ఎం.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'నేడు డయల్ యువర్ సీపీ' కార్యక్రమం

మహారాణిపేట, జనవరి 1: డయల్ యువర్ సీపీ కార్య క్రమంలో మంగళవారం నిర్వహించనున్నట్లు పోలీసు కమిషనరేట్ అధికారులు తెలిపారు. ఉదయం 11 నుంచి 12.30 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. 0891-2523408 నంబరుకు ఫోన్ చేసి కమిషనర్‌కు తమ సమస్యలను తెలియజేయవచ్చు. వీడియో ఫిర్యాదులను వాట్సప్ నంబరు 949333 6633లో చేయాలి.

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు



క్రీడాకారులతో రాష్ట్ర బాక్సింగ్ సంఘం గౌరవాధ్యక్షుడు నరసింగరావు

గాజువాక, జనవరి 1: ఢిల్లీలో ఈ నెల మూడు నుంచి ఆరో తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సోమవారం గాజువాకలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం గౌరవాధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు అభినందించారు. రాష్ట్రం నుంచి 150 మంది క్రీడాకారులు ఈ పోటీలకు ఎంపికవ్వగా, విశాఖ నుంచి 20 మంది హాజరవుతున్నారన్నారు. క్రీడాకారులకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గంటా నూకరాజు, ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, వెంకట్, ఆనంద్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

AJC CLASSIFIEDS

WANTED

★ సువర్ణభూమి సంస్థలో పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు హౌస్ వైఫ్స్, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. మంచి ఇన్సెంటివ్ + కమీషన్ కలదు. కోటీశ్వరులు అవ్వాలనుకునే వారికి మంచి అవకాశం. సంప్ర: 9666282005

AJV_11498

CHANGE OF NAME

★ I, Sandrana Ravi, S/o Sandrana Narasimha Rao, R/o D.No.6-60-12, Sramika Nagar, MVR College Road, Vishakapatnam, Andhra Pradesh-530026. Changed my Surname from Sundrana Ravi (Old Name) to Sandrana Ravi (New Name) S/o Sandrana Narasimha Rao for all purposes.

AJH-01388

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

For Advertisement Contact :
9963231176, 9966165093

ప్రభుత్వం దిగిరాకుంటే ఉద్యమం ఉధృతం

» సమగ్ర శిక్ష ఉద్యోగులు హెచ్చరిక



పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు

కంచరపాలెం, జనవరి 1: సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం ప్రకటన చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తా జేఏసీ జిల్లా నాయకులు పుండరీ కాక్ష, గణపతిరావు హెచ్చరించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారంతో 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సోమవారం సీఎం జగన్‌కు పోస్టుకార్డులను రాసి పంపించారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా తమకు ఇచ్చిన హామీలు ప్రభుత్వానికి కనిపించలేదా అంటూ నినాదాలు చేశారు. అనంతరం జీవిఎంసీ గాంధీ విగ్రహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్, ఎల్ఐసీ కూడలి మీదుగా నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులపై ప్రభుత్వం చిన్నిచూపు దుర్మార్గమన్నారు. వీరి సమ్మెతో విద్యావ్యవస్థ కార్యకలాపాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యంగ్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి గుణపాఠంచెబుతామని హెచ్చరించారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో మార్గశిర పూజలు

» భక్తుల రద్దీ



అలంకరణలో అమ్మవారు

జగదాంబ కూడలి, జనవరి 1: మార్గశిర మాస ఉత్సవాలు పురస్కరించుకుని సోమవారం కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలకు భక్తులు బారులుతీరారు. ఉచిత దర్శనాలతో పాటు రూ. 500,200,100 టికెట్ల దర్శనాల క్యూలైన్లు కిటకిటలాడాయి. ప్రధాన ద్వారం నుంచి టౌన్ కొత్తరోడ్డు వరకు లైన్లలో భక్తులు బారులు తీరారు. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి సోమవారం నిర్వహించిన త్రికాల పంచామృతాభిషేక సేవలో 62 మంది భక్తులు పాల్గొన్నారు. జగన్నాథ స్వామి ఆలయం వద్ద మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణకార్య క్రమం నిర్వహించారు. ధర్మ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.



క్యూలో భక్తులు

ఎక్కడ చూసినా చెత్తాచెదారమే..

» దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు

» రోడ్డుపైకి వచ్చేస్తున్న వైనం



డాబాగార్డెన్స్ పోస్టాఫీస్‌వీధిలో చెత్త కుప్పలు

డాబాగార్డెన్స్, జనవరి 1: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె చేస్తున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. దీంతో దుర్గంధం వ్యాపిస్తోంది. జీవీఎంసీ పరిధి 31వ వార్డులోని డాబాగార్డెన్స్, సెంటర్‌పాయింట్ జంక్షన్, పోస్టాఫీస్ రోడ్డు తదితర ప్రాంతాల్లోని రాకపోకలు సాగించే వాహనదారులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. డంపర్‌బిన్‌లు చెత్త నిండిపోయి రోడ్డుపైకి వచ్చేస్తోంది. సాయంత్రం వేళలో ఈ సమస్య మరింత జఠిలంగాతయారైంది. దోమలతో పాటు వివిధ క్రిమికీటకాలు వృద్ధి చెందడంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. విష జ్వరాలు ప్రబలుతాయని భయం వ్యక్తంచేస్తున్నారు.

జనసేన, టీడీపీ ఉమ్మడి విజయానికి కృషి

» ఉత్తర నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి ఉషాకిరణ్



నూతన సంవత్సర వేడుకల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు

సీతమ్మధార, జనవరి 1: సీతమ్మధారలో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యకులు అడబాల లక్ష్మీ శ్రీనివాస్, మురళి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను పరిక్షించుకుంటాం

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 12: పోరాటాలతోనే స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1,054వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక పోరాటాలను అణచివేసేందుకు ఎన్ని కుట్రలు పన్నినా నేలకు కొట్టినా బంతిలా కార్మికులు ఉవ్వెత్తున పైకి లేస్తారన్నారు. నాయకుడు యు.రామస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఉక్కు పరిరక్షణ కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలన్నారు. నాయకులు జె.అయోధ్యరామ్, కేఎస్ఎన్ రావు, వరసాల శ్రీనివాసరావు, గంగవరం గోపి, పరంధామయ్య, బోసుబాబు, వి.ప్రసాద్ పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

సీతమ్మధార, జనవరి 1: సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ రాజు కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంచారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.వీకేపీసీపీఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ, వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్ల శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మరెడ్డి, సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, చల్లా రజని ఈశ్వరరావు, కంటిపాము కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు

» జ్ఞానాపురం, కంచపాలెంలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



జ్ఞానాపురం రైల్వే స్టేషన్ కూడలి ఏర్పాటు చేసిన వేగ నిరోధం



ఎర్నిమాంబ ఆలయం వద్ద నిర్మిస్తున్న స్పీడ్ బ్రేకర్

జ్ఞానాపురం, జనవరి 1: కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపడుతున్నారు. మర్రిపాలెం నుంచి కంచరపాలెం, జ్ఞానాపురం రహదారిలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలు, కళాశాలలు, ఆలయాల ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే జ్ఞానాపురం రైల్వే స్టేషన్ కూడలి, ఎర్నిమాంబ దేవాలయాల వద్ద ఇటీవల జీవీఎంసీ అధికారులతో కలసి స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కొన్నినెలలుగా బీఆర్‌టీఎస్ రహదారిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మధ్య దారిలో ద్విచక్రవాహనాలు, ఆటోలు ప్రయాణించకుండా ఫ్లెక్లీలు, ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

» నూతన సంవత్సరం పురస్కరించుకుని పూజలు



జ్ఞానాపురంలో ఎర్నిమాంబ

జ్ఞానాపురం, జనవరి 1: నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం జ్ఞానాపురం ఎర్నిమాంబ, వెంకటేశ్వరమెట్ట బల్లిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయాలను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించున్నారు. జ్ఞానాపురం పునీతపెతేరు దేవాలయంలో క్రైస్తవులు ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వృద్ధాశ్రమంలో వితరణ



వృద్ధులకు అన్న వితరణ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు



కుమ్మరవీధి పోలమాంబ అమ్మవారు

శ్రీ లక్ష్మీ సన్యాసిరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆళ్ల సతీష్‌బాబు ప్రేమసమాజంలో వృద్ధుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే బాషా, కేపీ రావు తదితరులు పాల్గొన్నారు.

పాతనగరంలో..

జగదాంబ కూడలి: నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ 30వ వార్డు కుమ్మరవీధి పోలమాంబ ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు జరిపారు. భద్రాది రామాలయం నుంచి తీసుకువచ్చిన అక్షితలను పూజారి భక్తులు అందజేశారు. దసపల్లా వద్ద శివాలయంలో భక్తులు నామార్చనలు, అభిషేకపూజలు చేశారు. వన్‌టౌన్ ఆంజనేయస్వామి, పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ ఆలయాలకు భక్తుల తాకిడి కనిపించింది. వన్‌టౌన్‌పోలీస్ స్టేషన్ పాత శివాలయం, ఎంబర్ మన్నారు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు భక్తులు వచ్చారు.

ఇసుక అమ్మకాలు బంద్

... 5వ పేజీ తరువాయి

నిర్మాణాలు చేపట్టే బిల్డర్లు శ్రీకాకుళం జిల్లా నుంచి ఇసుక తెచ్చుకుంటుండగా, చిన్నపాటి నిర్మాణదారులు మాత్రం ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడుతున్నారు. ప్రైవేటు వ్యాపారులు ఒడిశా నుంచి తీసుకువచ్చి అమ్ముతున్న ఇసుక అంత నాణ్యతగా ఉండదని పలువురు మేస్త్రీలు చెబుతున్నారు. అయినా టన్ను, రెండు టన్నులకు శ్రీకాకుళం వెళ్లలేక నగరంలో అందుబాటులో ఉన్న ఇసుక కొనుగోలు చేస్తున్నామని అంటున్నారు.

ఇసుక అమ్మకాలు లేకపోయినా యాడ్స్ తప్పనిసరి

ప్రభుత్వపరంగా నగరంలో ఇసుక అమ్మకాలు లేకపోయినా అధికార పార్టీకి చెందిన పత్రికకు గనుల శాఖ ప్రతి వారం క్రమం తప్పకుండా ప్రకటనలు (యాడ్స్) మాత్రం విడుదల చేస్తోంది. రవాణా చార్జీలతో కలిపి టన్ను ఇసుక భీమిలిలో రూ.1,160, విశాఖ తూర్పు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ, గాజువాక నియోజకవర్గాల్లో రూ.1,400, పెందుర్తి నియోజకవర్గంలో రూ.1,600 ధర నిర్ణయించినట్లు పేర్కొంది. నగరంలోని డిపోల్లో ఇసుక విక్రయించకపోయినా అధికార పార్టీ పత్రికకు ప్రకటనలు ఇవ్వడంపై నగరవాసులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. అసలు ఇసుక విక్రయాలకు సంబంధించి వారం వారం ప్రకటనలు ఇవ్వడమే విడ్డూరంగా ఉందంటున్నారు.

తెగ తాగేశారు

... 5వ పేజీ తరువాయి

రెస్టారెంట్లలో మరో గంట...అంటే ఒంటి గంట వరకు మద్యం సేవించడానికి అనుమతి ఇచ్చింది. అసలే నూతన సంవత్సర వేడుకలు..ఆపైన అర్ధరాత్రి వరకు తెరిచి వున్న మద్యం దుకాణాలు..ఇంకేముంది మందుబాబులు ఎడాపెడా మద్యం కొనుగోలు చేశారు. దుకాణాలు, బార్లు, స్టార్ హోటళ్లలో కలిపి ఆదివారం ఒక్కరోజే సుమారు పదిన్నర కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయించారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు 9,088 కేసులు మద్యం, 6,841 కేసుల బీరు అమ్ముడయ్యాయి. కాగా, శనివారం రూ.8 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. సోమవారం కూడా అమ్మకాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకూ విక్రయాలు జరుగుతాయి.

కైలాసగిరిపై అడ్వెంచర్ స్పోర్ట్స్

... 5వ పేజీ తరువాయి

చూసుకోవలసి ఉంటుంది. అయితే ఇలాంటి ప్రాజెక్టులు నడిపిన అనుభవం ఉన్నవారికే అవకాశం ఇస్తామని వీఎంఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. జిప్ లైనర్, స్కై సైక్లింగ్ ప్రాజెక్టులు చాలాకాలంగా ప్రతిపాదనల్లో ఉన్నాయని, వాటిని ఈసారి పూర్తిచేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువస్తామని అంటున్నారు. ఈ ప్రాజెక్టులకు టెండర్లు సమర్పించేందుకు ఈ నెల 9వ తేదీ వరకు గడువు ఇచ్చారు.

వీసీ అంటే అంత చులకనా!?

... 5వ పేజీ తరువాయి

ఇన్‌చార్జి వీసీ పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలు క్యాంపస్‌లో ఉన్నాయి. దీనిపై ప్రస్తుత ఇన్‌చార్జి వీసీ కూడా సీరియస్‌గానే ఉన్నట్టు చెబుతున్నారు. తనకు తెలియకుండా ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఊరుకునే ప్రసక్తే లేదని పలువురు అధికారులకు ఇప్పటికే ఆమె గట్టిగా చెబుతున్నారు. ఇకపోతే, ఫెస్టివల్ నిర్వహణను పరిశీలించేందుకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నుంచి రెండు రోజుల్లో పరిశీలకుడు రానున్నారు.

ఫెస్టివల్‌కు 1,000 మంది విద్యార్థులు

బీచ్‌రోడ్డులోని ఏయూ కాన్వొకేషన్ హాలులో నిర్వహించనున్న సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌కు ఏపీ, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి వంటి రాష్ట్రాల నుంచి సుమారు వేయి మంది విద్యార్థులు హాజరవుతున్నారు. థియేటర్ ఆర్ట్స్, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్, డ్యాన్స్, లిటరరీ వంటి అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ఉంటాయి. ఫెస్టివల్‌కు హాజరవుతున్న విద్యార్థులు ఉండేందుకు అనుగుణంగా వర్సిటీలోని హాస్టళ్లను సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం విద్యార్థులు ముందుగానే సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నట్టు చెబుతున్నారు.

వీధులు చెత్తమయం

... 5వ పేజీ తరువాయి

ఉద్యోగులు ప్రధాన రహదారులు వరకూ శుభ్రం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశం మేరకు వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు ఒక రోజు బయటకు వచ్చి చీపుర్లు పట్టినా, అవన్నీ ఫొటోల పోజులకే పరిమితమయ్యాయి. ప్రస్తుతం నగరంలో అంటువ్యాధులు ఉన్నాయి. చాలామంది జలుబు, దగ్గు, జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ చెత్తను త్వరగా తరలించకపోతే ఇంకా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నేటి నుంచి నీటి సరఫరా కార్మికుల సమ్మె

పారిశుధ్య కార్మికుల సమ్మెకు మద్దతుగా నీటి సరఫరా కార్మికులు కూడా సమ్మె చేయాలని సోమవారం నిర్ణయించారు. వీరంతా మంగళవారం నుంచి విధులు బహిష్కరిస్తారని కార్మిక సంఘ నాయకులు తెలిపారు.

అంగన్‌వాడీల అలుపెరుగని పోరు

... 5వ పేజీ తరువాయి

ఉద్యోగులు మాదిరిగా రిటైర్‌మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలి. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి. పెండింగ్‌లో ఉన్న సెంటర్ల అద్దెలు చెల్లించాలి. లబ్ధిదారులకు నాణ్యమైన సరకులు అందించాలి. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి. వివిధ రకాల యాప్‌ల ఒత్తిడి నుంచి ఉద్యోగులకు విముక్తి కల్పించాలి.

ప్రభుత్వానికి పట్టకపోవడం దారుణం

వై.తులసి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు

అంగన్‌వాడీ సిబ్బంది గడిచిన 21 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం దారుణం. ప్రభుత్వం దిగి రాకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తాం. కేంద్రాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉంటాయో ప్రభుత్వ పెద్దలకు ఇప్పటికే అర్థం అయి ఉంటుంది. కేంద్రాల తాళాలు పగులగొట్టినంత సులభం కాదు ...పిల్లలను, లబ్ధిదారులను కేంద్రాలకు తీసుకురావడం, వారికి పోషకాహార సరుకులు పంపిణీ చేయడం. ఇప్పటికైనా మా ఉద్యోగాల్లో ఉన్న ఇబ్బందులను, కృషిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి.

తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులు

పి.మణి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు

ఏళ్ల తరబడి పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రోజుల తరబడి ఆందోళనలు చేస్తున్న ఉద్యోగులు మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు గురవుతున్నారు. ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికైనా నెరవేర్చాలి.

ఎస్‌డీవీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు



ఇసుకపల్లి.గణేశ్ కుమార్ రాజుకి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

మురళీనగర్, జనవరి 1 ; మురళీనగర్ బిర్లా జంక్షన్‌లోని ఎస్‌డీవీ కార్యాలయంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీదేవి కేబుల్ ఛానెల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ పి.సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఛానెల్ అధినేత ఇసుకపల్లి. గణేశ్‌కుమార్ రాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీదేవి అమ్మవారి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా గణేశ్‌కుమార్ రాజు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఎస్‌డీవీ సంస్థ సిబ్బంది, అతిథులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సర వేళ.. ఆలయాలకు ప్రత్యేక శోభ

కూర్మన్నపాలెం, జనవరి 1: నూతన సంవత్సరం ఆరంభం రోజున ఆలయాలకు వెళితే అంతా శుభం జరుగుతుందని అందరూ విశ్వసిస్తారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లోని ఆలయాలను నిర్వాహకులు విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా ప్రత్యేకంగా అలంకరించారు. ఈ నేపథ్యంలో సోమవారం పలు వార్డుల్లోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. 88వ వార్డు పరిధి గ్రీన్ సిటీ శ్రీవారి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి పంచామృతాభిషేకాలు, తోమాలసేవ నిర్వహించారు. 86వ వార్డు శాత వాహననగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో స్వామివారిని శోభాయమానంగా అలంక రించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మాతృశ్రీనగర్ లోని కాశీఅన్నపూర్ణాదేవి సమేత విశ్వేశ్వరా లయంలో ఆలయ ధర్మకర్త దామా సుబ్బారావు, దమయంతి ప్రత్యేక పూజలు జరిపారు. 87వ వార్డు రాజులపాలెం కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించేందుకు భక్తులు పోటెత్తారు. 70వ వార్డు డ్రైవర్స్ కాలనీలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని పుష్పాలతో అలంకరించి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఎర్రగెడ్డకాలనీ వరసిద్ధి వినాయక ఆలయంలో, కుంచుమాంబ ఆలయం, రామాలయానికి పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేశారు.

ఉక్కుటౌన్‌షిప్: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉక్కు టౌన్‌షిప్‌లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం, వేంకటేశ్వరస్వామి, త్రిశక్తి అమ్మవార్లు, అయ్యప్ప ఆలయాల్లో అభిషేకాలు, పూజలు జరిపారు. వేకువజాము నుంచే ఆయా ఆలయాలకు భక్తులు తరలివచ్చారు.

అగనంపూడి: జీవీఎంసీ 79, 85 వార్డుల పరిధిలోని ఆలయాలు న్యూ ఇయర్ సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. అగనంపూడిలోని దుర్గమాంబ ఆలయంతో పాటు శివాలయం, షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. దుర్గమాంబ ఆలయంలో బొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం పఠించారు. సమితి ఆర్గనైజర్ చిత్తా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: బీహెచ్‌పీవీ ప్రసన్నగిరిపై గల వేంకటేశ్వర వినాయకస్వామి దేవస్థానంలో, షీలానగర్‌లోని ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బాలాజీ దివ్యక్షేత్రంలో శ్రీవారిని పంచామృతాలతో అభిషేకించాక ప్రత్యేక పుష్పాలు, నగలతో అలంకరించి పూజలు జరిపారు. ప్రసన్నగిరిపై గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

పూజలు, అభిషేకాలలో పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో గ్రీన్‌సిటీ ఆలయంలోని వేంకటేశ్వరస్వామి



ఉక్కు త్రిశక్తి ఆలయంలోని దుర్గాదేవి అమ్మవారు



ఎమ్మెల్యే నాగిరెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును సత్కరించిన నాయకులు

రసవత్తరంగా రాజకీయం

గాజువాకలో నూతన సంవత్సర వేడుకలను వేదికగా చేసుకున్న వివిధ పార్టీల నాయకులు

గాజువాక, జనవరి 1: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆశావహులకు నూతన సంవత్సర వేడుకలు వేదికగా మారాయి. మును పెన్నడూ లేని విధంగా టికెట్లు ఆశిస్తున్న వారంతా పోటాపోటీగా న్యూ ఇయర్ వేడుకలను సోమవారం నిర్వహించడం రాజకీయ చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే నాగిరెడ్డి తన స్వగృహంలో, మాజీ ఎమ్మెల్యే టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గాజువాకలోని పార్టీ కార్యాలయంలో, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య జింజర్ హోటల్‌లో, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉరుకూటి చందు శ్రీకృష్ణ కల్యాణ మండపంలో, బీజేపీ గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జి కరణంరెడ్డి నరసింగరావు పాత కర్ణవానిపాలెంలో పోటాపోటీగా కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు అధిక శాతం మంది హాజరయ్యేలా గ్రూపులలో మెసేజ్‌లు,వాయిస్ మెసేజ్‌లు పెట్టడంతోపాటు బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేసినట్టు సమాచారం అందించారు. దీంతో ఆయా నాయకుల అనుచరగణంతో పాటు అభిమానులు తరలివెళ్లారు. అన్నిచోట్లా ఈసారి నియోజకవర్గ టికెట్ ఏ పార్టీలో ఎవరికి వస్తుందన్న అంశంపైనే చర్చ సాగింది. టీడీపీకి సంబంధించి పల్లా శ్రీనివాసరావుకే టికెట్ వస్తుందని ఆయనతో పాటు అనుచర వర్గం ధీమాగా ఉంది. వైసీపీకి సంబంధించి ఉరుకూటి చందుకు టికెట్ కేటాయిస్తున్నట్టు ఇటీవల ఆ పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే అప్పటివరకు వైసీపీ ఇన్‌చార్జిగా ఉన్న తిప్పల దేవన్‌రెడ్డికే ఎమ్మెల్యే టికెట్ వస్తుందన్న నమ్మకంతో ఉన్న ఆయన్ను అర్ధంతరంగా ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పించి ఉరుకూటి చందుకు అధిష్ఠానం అప్పగించింది. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన ఉన్న ఆయన పార్టీకి దూరంగా ఉంటున్నారు. కాగా గాజువాక అసెంబ్లీ టికెట్‌ను సామాజిక సమీకరణను ప్రాతిపదికగా తీసుకుని, కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్నందున తనకే కేటాయించాలంటూ మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య తన ప్రతిపాదనను అధిష్ఠానం ముందుంచారు. ఇలా టికెట్ కోసం యత్నించే వారంతా ఎవరికి వారు పార్టీల పరంగా న్యూ ఇయర్ వేడుకలను తమ అనుచరులు, అభిమానుల సమక్షంలో నిర్వహించుకున్నారు.

వెంకటాద్రిపై ధనుర్మాస ఉత్సవాలు



పెందుర్తి, జనవరి 1: నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా పెందుర్తి వెంకటాద్రి శిఖరంపైనున్న వేంకటేశ్వరస్వామిని నవనీత(వెన్న)తో అలంకరించారు. సోమవారం మూలవిరాట్ విగ్రహానికి నవనీతంను పూసి అనంతరం పూజలు చేశారు. 27 నక్షత్ర కూటమి ఉన్నందున శ్రీవారికి 27 కిలోల వెన్నతో అలంకరించారు. తొలుత ధనుర్మాసోత్సవాల్లో భాగంగా భక్తులు సామూహిక తిరుప్పావై పారాయణాన్ని పఠించారు. ఈ సందర్భంగా అర్చకులు మహర్షి రామానాజుచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, విశేష అర్చన, అఖండ హారతులిచ్చారు.



ఉక్కు అఖిలపక్ష నాయకులను సత్కరించిన దృశ్యం

'ఉక్కు'ను కాపాడుకునేందుకు ఐక్యంగా ముందుకు సాగుతాం'

గాజువాక /ఉక్కుటౌన్‌షిప్, జనవరి 1: స్టీల్‌ప్లాంట్ ఇంటక్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కేక్ కట్ చేసి కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె.అయోధ్యరామ్‌లు మాట్లాడుతూ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు అందరం ఐక్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్మిక సంఘాలు ఐక్యంగా ఉంటూ ప్లాంట్ ప్రైవేటీకరణను ముందుకు సాగనివ్వమన్నారు. నాయకులు నీరుకొండ రామచంద్రరావు, కేఎస్ఎన్ రావు, యు.రామస్వామి, కారు రమణ, కామేశ్వరరావు, పి.రామ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇక్కడి టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బొండా జగన్, గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, మొల్లి ముత్యాల నాయుడు,నాయకులు కర్రి దోశేంద్ర, కె.సత్యారావు,ఎం. రాజు, తదితరులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఆధునికీకరించిన గ్రంథాలయ భవనం ప్రారంభం



గ్రంథాలయ భవనం ప్రారంభిస్తున్న హెచ్ఎస్ఎల్ సీఎండీ హేమంత్ ఖత్రే

సింధియా, జనవరి 1: గాంధీగ్రాంలో ఆధునికీకరించిన పశువైద్యశాల, గ్రంథాలయాన్ని సోమవారం హెచ్ఎస్ఎల్ సీఎండీ హేమంత్ ఖత్రే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎస్ఆర్‌లో భాగంగా అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతున్నామన్నారు. మరిన్ని సేవా కార్య క్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, డాక్టర్ సునీల్‌కుమార్, డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **డెవిల్ :** జగదాంబ, వెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **బబుల్ గమ్ :** శరత్, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **సలార్ :** మెలోడి, సంగం, శారద, శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), లిఖిత(శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **పిండం :** మోహిని (గాజువాక)
- **ఆక్వామెన్ :** సుకన్య(గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **హాయ్ నాన్న :** మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), గణేష్ (తగరపువలస),

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 24, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 42, బెండకాయలు 54, పచ్చిమిర్చి 44, కాకరకాయలు 52, బీరకాయలు 54, ఆనపకాయలు 32, కాలీఫ్లవర్ 28, క్యాబేజ్ 20, క్యారెట్ 42, దొండకాయలు 52, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 84, అల్లం (పాతది) 100, బరబాటి 54, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 55, గోరుచిక్కుడు 44, దోసకాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 220, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 38 , ఆగాకర 84, పొటల్స్ 58, కీరదోస 24, కాప్సికమ్ 66, పొట్లకాయ (పెద్దది) 15, చేమదుంపలు 56, చిలగడదుంపలు 24 , కంద 50, దేముడుచిక్కుడు 50, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడిఅల్లం 60, బొప్పాయి 28, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	625
విజయనగరం	629
శ్రీకాకుళం	629

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	90
ఫారం ధర	110
విత్ స్కిన్	190
స్కిన్‌లెస్	200

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 1లో..

ఎక్కడ చూసినా చెత్తకుప్పలే..

జ్వరాలు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు



నెల్లిముక్కు కూడలిలో చెత్త

పెదగంట్యాడ, జనవరి 1: జీవీఎంసీ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు సమ్మెబాట పట్టడంతో ఎక్కడికక్కడ చెత్తకుప్పలు పేరుకుపోయాయి. నిర్వాసిత కాలనీల్లోని రహదారుల్లో ఎక్కడ చూసినా చెత్త, వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. ఇళ్ల నుంచి చెత్త సేకరణ నిలిచిపోవడంతో ప్రజలంతా చెత్తాచెదారాన్ని రోడ్డు పక్కన పడేస్తున్నారు. దీంతో ఆయా మార్గాల్లో తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. పందులు, పశువులు చెత్తాచెదారాన్ని చిందరవందర చేస్తుండడంతో పరిసర ప్రాంతాల్లో దుర్భరంగా మారుతున్నాయని, దోమలు విజృంభిస్తున్నందున జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అందువల్ల ఉన్నతాధికారులు చెత్త తరలింపునకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అక్కిరెడ్డిపాలెం: కాంట్రాక్టు కార్మికుల సమ్మె ప్రభావంతో 68, 69 వార్డుల్లో పారిశుధ్యం అధ్వానంగా మారింది. అక్కిరెడ్డిపాలెం, రామ్‌నగర్, షీలానగర్, హరిజన జగ్గయ్యపాలెం, నాతయ్యపాలెం కాలనీల్లోని ప్రధాన రహదారుల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వుడానగర్‌లో మొక్కలు పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న ఫార్మా ఉద్యోగులు

కూర్మన్నపాలెం, జనవరి 1: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర ముగింపు స్ఫూర్తితో ఫార్మా ఉద్యోగుల సంఘం సభ్యులు తీసుకు వచ్చిన 3,132 మొక్కలను నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం 86వ వార్డు పరిధి వుడానగర్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యుడు పి.మురళీ మోహన్ మాట్లాడుతూ వుడానగర్ 1-7 కాలనీల్లో మొక్కలను నాటుతున్నామన్నారు. టీడీపీ వార్డు కార్యదర్శి వేగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలుష్య నివారణ కోసం ఇంటికొక మొక్కను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నల్ల రామారావు, ప్రసాద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

▸▸ టీడీపీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే గణబాబు



గణబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు, అభిమానులు

గోపాలపట్నం, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు సోమవారం పలుచోట్ల ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. పలుపార్టీ నేతలకు కార్యకర్తలు, నాయకులు శుభాకంక్షలు తెలిపారు. గోపాలపట్నంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకు శుభకాంక్షలు తెలపడానికి అయన క్యాంప్ కార్యాలయానికి నగరం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారికి, నియోజకవర్గ ప్రజలకు గణబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పదో రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

పెందుర్తి, జనవరి 1: అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన నిరవధిక సమ్మె పదో రోజుకు చేరింది. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న శిబిరం వద్ద ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దేవి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిత, జిల్లా అధ్యక్షురాలు బృంద పాల్గొన్నారు,

వాహనాలను అడ్డుకున్న పారిశుధ్య కార్మికులు



అప్పలనర్సయ్యనగర్‌లో వాహనాన్ని అడ్డుకున్న పారిశుధ్య కార్మికులు

వేపగుంట జనవరి 1: జీవీఎంసీ జోన్ 8 పరిధిలోని పారిశుధ్య కార్మికుల సమ్మె కొనసాగుతోంది. దీంతో వార్డుల్లో చెత్త ఎక్కడిక్కడ పేరుకుపోవటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. శానిటరీ అధికారులు అప్పలనర్సయ్యనగర్‌లో పేరుకుపోయిన చెత్తను తరలించేందుకు అధికారులు ప్రయత్నించగా, పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు. కొద్దిసేపు వాగ్వాదం అనంతరం కేవలం ఒక్కవాహనాన్ని మాత్రమే తరలించేందుకు వారు అంగీకరించారు.

ఉత్సాహభరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మల్కాపురం, జనవరి 1: షిప్‌యార్డు ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా సోమవారం జరిగింది. 40 ఏళ్ల కిందట పదో తరగతి ఈ హైస్కూల్‌లో పూర్తిచేసిన వీరంతా యారాడ సముద్రతీరంలో సమావేశమయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. కష్ట సుఖాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. తొలుత కరోనాతో మృతి చెందిన మిత్రులకు సంతాపం తెలిపారు.

కాంగ్రెస్ గూటికి దివాకర్

పెందుర్తి, జనవరి 1: విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ నేత పెందుర్తికి చెందిన వేగి దివాకర్ తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు.సోమవారం అమ లాపురంలో పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయనప్రజారాజ్యం యువజన జిల్లా అధ్యక్షుడిగా, జనసేనలో పనిచేశారు. వైసీపీలో చేరిన ఆయన కొం తకాలంగా మౌనంగా ఉన్నారు. దివాకర్ వెంట, ఆడారి రమేశ్‌నాయుడు, షేక్ షఫీఉల్లా,ముక్క రామునాయుడు రాంబాబు కాంగ్రెస్‌లో చేరారు.

IDBI BANK LTD | రిటైల్ అస్సెట్స్ సెంటర్ సిరిపురం, విశాఖపట్నం-530003 | స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

పట్టిక IV-A (నియమావళి రూలు 8(6) చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఐడిబిఐ బ్యాంక్ ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించబడిన బకాయి మొత్తమును వసూలు చేయుట కొరకు ఐడిబిఐ బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/ భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ అధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఏలా ఉన్నది అలానే" మరియు "ఎట్టి పునర్విమర్శనకు మరియు ఫిర్యాదు లేని" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఈ నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు క్రింద తెలుపబడినవి. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా వెబ్‌సైట్ : www.bankeauctionwizard.com నందు అమ్మకం జరుగును.

1) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) ఋణగ్రహీత(ల) పేర్లు: శ్రీ వెంకటరావు రెడ్డిపల్లి, # 2-70, మింధి గ్రామం, బి.హెచ్.పి.వి.పోస్ట్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530012. వేరొక ఐరునామా: హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, గాంధీగ్రామ్ పోస్ట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005, వేరొక చిరునామా: మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.17, హిందూజ నగర్, సర్వే నెం. 19/2, అప్పికొండ గ్రామ పంచాయితీ, పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005, 2) శ్రీమతి వరలక్ష్మి రెడ్డిపల్లి, # 2-70, మింధి గ్రామం, బి.హెచ్.పి.వి.పోస్ట్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530012. 3) శ్రీ కంబాల గంగాధరరావు, ఇయంపి నెం.72-4-ఎ632, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్, హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, గాంధీగ్రామ్ పోస్ట్, విశాఖపట్నం, వేరొక చిరునామా: క్యు నెం. 707 ఎ, సింధియా న్యూ కాలనీ, గాంధీగ్రామ్ పోస్ట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005 (అకౌంట్ నెం. 816675100005838). డిమాండ్ నోటీసు తేది: 22-12-2007, స్వాధీనత తేది: 03-03-2009, బకాయి మొత్తం: తేది 22-12-2007 నాటికి రూ. 6,14,547/- (అక్షరాల అరు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది: 23-12-2007 నుండి వర్తించు వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి. (ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును). ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రేషన్, అప్పికొండ గ్రామ పరిధి, అప్పికొండ పంచాయితీ, హిందూజ నగర్, సర్వే నెం. 19/2లోని ఫ్లాట్ నెం.17తో గల మొత్తం 166.60 చ॥గ॥లు లేదా 139.349 చ॥మీ॥ల విస్తీర్ణంలో 83.3 చ॥గ॥లు లేదా 69.649 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం వెంకటరావు రెడ్డిపల్లి గారికి చెందినది. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3150/2006 ప్రకారం) మొత్తం ఆస్తినకు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.16, దక్షిణం: 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.18, ఉత్తరం: ఐసారపు కుమారి మరియు ఇతరులకు చెందిన భూమి. కొలతలు: తూర్పు: 30' అ॥లు లేదా 9.14 మీ॥లు, దక్షిణం: 50' అ॥లు లేదా 15.24 మీ॥లు, పడమర: 30' అ॥లు లేదా 9.14 మీ॥లు, ఉత్తరం: 50' అ॥లు లేదా 15.24 మీ॥లు.

రిజర్వు ధర : రూ.8,05,495/- ధరావత్తు : రూ.80,549/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

2) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) మెస్సర్స్ యస్‌పి ట్రేడర్స్, # 6-20-20/3, ఈస్ట్ పాయింట్ కాలనీ, లాసన్స్‌బే కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017, 2) మెస్సర్స్ యస్‌పి ట్రేడర్స్, # 6-15-33/ఎ, చినవాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017, 3) శ్రీ యామికె విజయరామ శరత్‌వర్మ, తండ్రి: వైవి ప్రసాద్, 10-04-1/5బి, సత్తర్యుపేట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535002. 4) శ్రీ యామికె విజయరామ శరత్ వర్మ, # 6-20-20/3, ఈస్ట్‌పాయింట్ కాలనీ, లాసన్స్ బే, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-533017. (అకౌంట్ నెం. 0031651100000949; 0031673200000277; 00316722000029). డిమాండ్ నోటీసు తేది: 07-07-2022, స్వాధీనత తేది: 27-09-2022, బకాయి మొత్తం: తేది. 31-05-2022 నాటికి రూ. 21,32,876.07 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పైరెండు వేల ఎనిమిదివందల డెబ్బై ఆరు రూపాయలు మరియు ఏడు పైసలు మాత్రమే) + తేది: 31-05-2022 నుండి వర్తించు వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి (ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును. ఆస్తి వివరములు: విజయనగరం జిల్లా, విజయనగరం యస్ఆర్ఓ, విజయనగరం మునిసిపాలిటీ, వంటితాడి అంగ్రహారం గ్రామము, యస్.నెం.115/7 నందు 244 చ॥గ॥లు స్థలము యామికె విజయరామ శరత్ శర్మ గారికి చెందినది (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 522/2018 ప్రకారం), హద్దులు: తూర్పు: ఎగిక్యూటెంట్ యొక్క మిగిలిన ఖాళీస్థలము, పడమర: శ్రీనాథ విజయలక్ష్మి యొక్క ఆస్తి, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: చెరువు.

రిజర్వు ధర : రూ.28,51,000/- ధరావత్తు : రూ.2,85,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, ఉ॥గం॥11.30 ని॥ల నుండి మ॥గం॥12.30 ని॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

3) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) శ్రీ జంపల ఉమా కిరణ్, తండ్రి: జె. వెంకట శివప్రసాద్, డి.నెం. 10-53-247, ఐడబ్ల్యుయస్ 23-5, రామ్‌నగర్, విశాఖపట్నం-530002. 2) శ్రీమతి జంపల అనిత, భర్త: ఉమా కిరణ్, డి.నెం. 10-53-247, ఐడబ్ల్యుయస్ 23-5, రామ్‌నగర్, విశాఖపట్నం-530002. 3) శ్రీ పిన్నంరాజు బుచ్చి వెంకట సత్య చంద్ర శ్రీనివాస్ రాజు, తండ్రి: సత్యనారాయణ రాజు, ఫ్లాట్ నెం. 301, అశోక్ అపార్ట్‌మెంట్స్, విశాలాక్షి నగర్, విశాఖపట్నం (అకౌంట్ నెం. 031675100019196). డిమాండ్ నోటీసు తేది: 01-08-2011, స్వాధీనత తేది: 14-02-2012, బకాయి మొత్తం: తేది. 31-07-2011 నాటికి రూ. 61,42,698/- (అక్షరాల అరవై ఒక్క లక్షల నలభై రెండు వేల ఆరు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది: 01-08-2011 నుండి వర్తించు వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి. (ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును).
ఆస్తి వివరములు : యలమంచిలి-531055, యస్ రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం. 81-4లోని 1790.80 చ॥గ॥లు సమానమైన 1497 చ॥మీ॥ల స్థలంలో రెండంతస్తుల భవనం జంపాల ఉమాకిరణ్ గారికి చెందినది. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 4402/2010 ప్రకారం). హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: కలిగట్ల పెద సూర్యారావుగారి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపన నరసింహమూర్తిరాజు మరియు వేదుల మంగ మొదలగు వారి భూమి.

రిజర్వు ధర : రూ.79,13,923/- ధరావత్తు : రూ.7,91,392/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, మ॥12.00 గం॥ల నుండి మ॥1.00 గం॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

4) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) శ్రీ చంద్రమౌళి పాణిగ్రహి, చిరునామా: ఫ్లాట్ నెం.: 303, స్కైలార్క్, సఫైర్ నెస్ట్, ఎడిజె బిఈఎమ్ఎల్ టౌన్‌షిప్, న్యూ తిప్పేంద్ర పోస్టు, జగదీష్‌నగర్, బెంగళూరు-560075, మరొక చిరునామా: శాస్కెన్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ లిమిటెడ్, లీడ్ ఇంజనీర్, ఎంప్లాయ్ కోడ్: 202202, బెగ్‌మానే టెక్ పార్క్, సివి రామన్ నగర్, బెంగళూరు-560093, మరొక చిరునామా: ఎస్.నెం.201/11, బక్కన్న పాలెం రోడ్డు, రెవెళ్ళపాలెం, మధురవాడ, విశాఖపట్నం, మరొక చిరునామా: నింబల్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 49-24-62, 3వ అంతస్తు, కోస్టల్ హార్డ్‌వేర్ పైన, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016. 2) శ్రీమతి అనిత పాణిగ్రహి, ఫ్లాట్ నెం.: 303, స్కైలార్క్, సఫైర్ నెస్ట్, ఎడిజె బిఈఎమ్ఎల్ టౌన్‌షిప్, న్యూ తిప్పేంద్ర పోస్టు, జగదీష్‌నగర్, బెంగళూరు-560075, 3) శ్రీ జరజపు కిరణ్ కుమార్, తండ్రి: జె.ఈశ్వర్, 19-10/1, చిన్న గదిలి, విశాఖపట్నం-530040. (అకౌంట్ నెం. 031675100011723). డిమాండ్ నోటీసు తేది: 05-08-2011, స్వాధీనత తేది: 14-02-2012,
బకాయి మొత్తం: తేది. 04-08-2011 నాటికి రూ. 47,36,806/- (అక్షరాల నలభై ఏడు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే) + తేది: 04-08-2011 నుండి వర్తించు వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి. (ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును).
ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, మధురవాడ రిజిస్టర్ ఆఫీస్ మరియు ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం రూరల్ మండలం,మధురవాడ గ్రామం, రావులపాలెం కుగ్రామం, సర్వే నెం.201/11 నందలి 600 చ॥గ॥లు లేదా 482.16 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యాపదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: గెడ్డ, దక్షిణం: బక్కన్న పాలెం రోడ్డు, పడమర: 10 అ॥ల రోడ్డు, ఉత్తరం: గుణ్ణం సూరిబాబు యొక్క ఖాళీ స్థలం.

రిజర్వు ధర : రూ.2,00,00,000/- ధరావత్తు : రూ.20,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, మ॥గం॥12.30 ని॥ల నుండి మ॥గం॥1.30 ని॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

వేలం యొక్క నియమ నిబంధనలు: (1) వేలంను బ్యాంకు వారి అనుమతి పొందిన సర్వీసు ప్రొవైడర్ M/s ANTARES SYSTEMS LIMITED, వారి వెబ్ పోర్టల్ https:www.bankeauctionwizard.com ద్వారా జరుపబడును. ఆన్‌లైన్ ఇవేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలతో ఇ-వేలం టెండరు పత్రము వెబ్‌సైట్ www.bankeauctionwizard.com లో లభించును. లేదా ఏదైనా ఇతర సహాయం కొరకు ఇ-మెయిల్ చిరునామా: nirmala.yeleti@idbi.co.in, chintada.rao@idbi.co.in, sushmitha.b@antaressystems.com/marina.j@antaressystems.com మరియు ఫోన్: 080-45982100, 8951944383 / 9686196751, www.bankeauctionwizard.com, M/s ANTARES SYSTEMS LIMITED, # 137/3, హగ్గేసు, కంగేరి, బెంగుళూరు మైసూర్ రోడ్, కెయమ్‌యస్ కోచ్ బిల్డర్స్ ఎదురు, బెంగుళూరు-560060 వారి ని సంప్రదించవలెను. (2) అనుమతి గల యూజర్ ఐడి / పాస్‌వర్డ్ & డిడి/పే ఆర్డర్ ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్ పేరున విశాఖపట్నంలో చెల్లుబాటు అయ్యేటట్లుగా లేదా RTGS లేదా ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్, రిటైల్ అసెట్ సెంటర్, విశాఖపట్నం వారి అకౌంట్ నెం. 0313700010793, IFSC Code: IBKL0000031 ద్వారా చెల్లించిన ఋజువు గల బిడ్డరు మాత్రమే ఇ-వేలంలో పాల్గొనుటకు అర్హులు. (3) విజేత బిడ్డరు ధరావత్తు సొమ్ము (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరుకు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏవిధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారి గారు బిడ్ ధర అనుమతించిన వెంటనే, విజేత అయిన బిడ్డరు వేలం పూర్తి అయిన రోజున, ధరావత్తు సరిచూచుకొని అమ్మకం ధరకు 25% విలువ అగునట్లు సొమ్ము చెల్లించవలెను. మిగిలిన 75% సొమ్మును అధీకృత అధికారి గారు వ్రాతపూర్వకంగా అనుమతించిన తేదీలోగా లేదా అమ్మకం తేదీ నుండి 15 రోజులలోగా పూర్తిగా చెల్లించవలెను. లేనిచో ధరావత్తు & అప్పటివరకు చెల్లించిన సొమ్ములు ఈయబడదు. దీనికి ఏవిధమైన ముందస్తు నోటీసు ఇవ్వబడదు. ఒకవేళ అమ్మకం నియమ నిబంధనలు అనుసరించుటలో విఫలమైన లేదా ఏదైనా తప్పుచేసినా, సదరు విఫలత చెందిన బిడ్డరుకు సదరు ఆస్తి పై గాని లేదా తదుపరి దానిని అమ్మగా వచ్చు సొమ్ములో భాగంపై గాని హక్కు లేదు. (4) విక్రయం బ్యాంకు ధృవీకరణకు లోబడి ఉంటుంది. (5) మొత్తం వేలం అమ్మకం సొమ్మును విజేత బిడ్డరు ద్వారా రాబట్టిన వెంటనే అధీకృత అధికారి గారు సదరు చట్టంలోని నియమముల ప్రకారం అమ్మకపు నిర్ధారణ పత్రమును జారీచేసెదరు. సదరు అమ్మకం నిర్ధారణ పత్రము జారీచేసిన వెంటనే అమ్మకం పూర్తియగును. అమ్మకం నిర్ధారణ పత్రము రిజిస్ట్రేషన్ గురించి అధీకృత అధికారి గారి ఏ బాధ్యత లేదు. అమ్మకపు ధృవపత్రం రిజిస్ట్రేషన్ చేసుకొను బాధ్యత బిడ్డరు పై ఉన్నది. ఇది అతడు/ ఆమె ఇష్టం పై ఆధారపడి ఉన్నది. (6) విజేత అయిన బిడ్డరు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, అయిన ఖర్చులు మొ॥ అన్ని అమ్మకపు ధృవపత్రం రిజిస్ట్రేషన్ కొరకు భరించవలెను. ఇది అతడు / ఆమె ఇష్టంపై ఆధారపడి ఉన్నది. విజేత బిడ్డరు, స్టాట్యూటరీ బకాయిలు/టాక్సులు/ఛార్జీలు/ఫీజులు కూడా చట్ట ప్రకారం మరియు ఇన్‌కంట్యాక్స్ చట్టాల ప్రకారం చెల్లించవలెను మరియు విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలు, నిర్వాహణ ఛార్జీలు (ఖర్చులు) మరియు ఇతర సేవల ఖర్చులు కూడా భరించవలెను. సదరు ఆస్తుల గురించి మరియు చెల్లించవలసిన స్టాట్యూటరీ బకాయిలు / ట్యాక్సులు, ఫీజు, విద్యుత్ ఛార్జీలు నిర్వహణ ఖర్చులు మొదలైనవి పై ఆస్తికి సంబంధించిన అన్నింటి గురించి ముందుగానే విచారణ చేసుకోవలెను. (7) అధీకృత అధికారి గారికి ఏదైన టెండరు లేదా బిడ్, ఏదైనా అన్ని ఆఫర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు ఏ కారణం తెలుపకుండా వేలం రద్దు చేయుటకు లేదా వేలం ఆపుటకు లేదా వాయిదా వేయుటకు మరియు అమ్మకం నియమ నిబంధనలు మార్పు చేయుటకు మొ॥ అన్నిటిపై పూర్తి అధికారం కలదు. (8) సెక్యూర్డు క్రెడిటార్ ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అది అలానే" మరియు "ఎట్టి పునర్విమర్శనకు మరియు ఫిర్యాదులేని" ప్రాతిపదికన పైన తెలిపిన ఆస్తులు విక్రయించబడతాయి. (9) ఔత్సాహిక బిడ్డర్లు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సులు మరియు టైటిల్ గురించి పరీక్షించుకొనుటకు / విచారించుకొనుటకు / తెలుసుకొనుటకు పూర్తి స్వతంత్ర్యం కలదు. బిడ్లు సమర్పించిన బిడ్డరుకు సదరు ఆస్తి స్థితిగతులు, తగిన పత్రములు, సమాచారం మొదలగు వాటి గురించి పూర్తిగా తెలియునని భావించబడును. బిడ్డరు ఆస్తిని దాని పరిసరాలు మొ॥ అన్ని బిడ్ సమర్పణకు ముందుగా పరీక్షించుకుని తృప్తి చెందినట్లుగా నిర్ణయించబడును. కావున బిడ్ సమర్పించే ముందు ఆస్తిని పరిసరాలను, అన్ని పత్రములను, స్వంత ఖర్చులతో స్వయంగా పరీక్షించుకొని బిడ్డర్లు వేలం బిడ్ సమర్పించి వేలం నందు పాల్గొనవలెను. బిడ్డరు అతడు / ఆమె ఆస్తుల పత్రములు, పేర్లు, వివరములు, పరిమాణం, లక్షణాల అమ్మకం కొరకు సమర్పించిన ఆఫరు స్వీకరించిన లేదా / అంగీకరించినచో అది బదిలీ చేయుటకు వీలు లేదు. (10) ఆఫర్ అమ్మకానికి స్వీకరించబడినది లేదా అమోదించబడినది లేదా బదిలీచేయబడదు.(11) ఈ విషయానికి చెందిన ఏవైనా వివాదాలు విశాఖపట్నంలోని న్యాయస్థానాల పరిధిలోకి మాత్రమే వస్తాయి. (12) పైన తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూలు 9(1) ప్రకారం ఈ పత్రికా ప్రకటన "15 రోజుల నోటీసు"గా ఇందుమూలముగా ప్రచురించడమైనది మరియు జారీచేయబడినది. (13) ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్, రిటైల్ అస్సెట్స్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం, ఫోన్: 0891-2871940 / 41 / 49 వారికి ముందుగా తెలిపి తేది.18-01-2024 (గురువారం), ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు ఆస్తులను తనిఖీ చేసుకొనవచ్చును.

తేది : 28-12-2023, ప్రదేశం : విశాఖపట్నం | అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

దళితుల ప్రతిఘటనకు భీమా కోరేగావ్ ఘటన ప్రతీక



అంబేడ్కర్ విగ్రహం ఎదుట నినాదాలు చేస్తున్న దళిత, ప్రజా సంఘాల నేతలు

డాబాగార్డెన్స్, జనవరి 1: మహారాష్ట్రలోని భీమా కోరేగావ్ యుద్ధం దళితుల ప్రతిఘటనా పోరాటానికి ప్రతీకగా నిలుస్తుందని దళిత, ప్రజా సంఘాల నేతలు అన్నారు. సోమవారం డాబాగార్డెన్స్ ఎల్ఐసీ బిల్డింగ్ దరి అంబేడ్కర్ విగ్రహం వద్ద కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ విజయోత్సవ రోజు నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. 201 ఏళ్ల కిందట మహారాష్ట్రలో పీష్వాల నిరంకుశ పాలనకు దళితులపై అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జనవరి 1న పీష్వాలను దళిత మహర్లు మట్టికరించారన్నారు. ఇది కుల బానిసత్వంపై తిరుగుబాటు అని తెలిపారు. అంటరానితనం, దళితులను మనుషులుగా చూడనిస్థితి, అణచివేతలు ఆనాటి సమాజంలో తీవ్రంగా ఉండేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేఎన్‌పీఎస్ ప్రతినిధి డెంకాడ ఆనంద్‌కుమార్, లలిత, కె.పద్మ, పరంధామయ్య అప్పారావు, బొడ్డు కల్యాణరావు, కె.చాన్నారావు, రాంప్రభు, విజ్ఞానంద్, సుగంధరత్నం, ధనరాజ్, జానకి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

మహారాణిపేట, జనవరి 1: పోలీసు కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం సిటీ ఆర్మడ్ రిజర్వ్ మైదానంలో కమిషనర్ రవిశంకర్ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీసీపీ కే శ్రీనివాసరావు కే ఆనందరెడ్డి, వల్లా వెంకటరత్నం, బీ లక్ష్మీనారాయణలతో పాటు ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

» కలెక్టర్ ఏ మల్లికార్జున

మహారాణిపేట, జనవరి 1: జిల్లా వ్యాప్తంగా మంగళవారంనుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. పట్టణ ప్రాంతాలు, అన్ని మండల్లాల్లో జూన్ 30 వ తేదీ వరకు చేపట్టే షెడ్యూల్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 605 చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటుచేయనున్నారు. పట్టణ ప్రాంతంలో 551 శిబిరాలు మండలాలలో 54 శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. మండలాల్లో మంగవారం, శుక్రవారంలో రెండు శిబిరాలు, పట్టణ ప్రాంతాల్లో బుధ, గురువారాలలో రెండుచోట్ల ఆరోగ్య శిబిరాలు కొనసాగిస్తారు. ప్రతి నెలా 100 ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరం వద్ద ఇద్దరు స్పెషలిస్టు వైద్యులతోపాటు నలుగురు వైద్యబృందంఉంటుందని కలెక్టర్ తెలిపారు. శిబిరాల వద్ద రిజిస్ట్రేషన్ హెల్ప్‌లైన్ కౌంటర్లు ఏర్పాటుచేస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో 72 రకాలు, మండల ప్రాంతంలో 92 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. 172 రకాల మందులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఆశ, ఏఎన్ఎంలు ఇంటింట ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఈసందర్భంగా సూచించారు.

అయోధ్య రాముని అక్షితలు పంపిణీ



అక్షితలు వితరణ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్

అక్కయ్యపాలెం, జనవరి 1: దక్షిణ నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్ కారాల మహేశ్ ఆధ్వర్యంలో 27వ వార్డు దొండపర్తిలో అయోధ్య శ్రీరామ జన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ బాల రాముని పూజ పవిత్ర అక్షితలు వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అక్షితలు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్వీఎస్ ప్రకాశ్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు ఎ.కుమార్‌రాజా, ఉపాధ్యక్షుడు నారాయణ, మహిళా నేతలు ఎ.శ్రీదేవి, జి.వరలక్ష్మి, ఎం.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'నేడు డయల్ యువర్ సీపీ' కార్యక్రమం

మహారాణిపేట, జనవరి 1: డయల్ యువర్ సీపీ కార్య క్రమంలో మంగళవారం నిర్వహించనున్నట్లు పోలీసు కమిషనరేట్ అధికారులు తెలిపారు. ఉదయం 11 నుంచి 12.30 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. 0891-2523408 నంబరుకు ఫోన్ చేసి కమిషనర్‌కు తమ సమస్యలను తెలియజేయవచ్చు. వీడియో ఫిర్యాదులను వాట్సప్ నంబరు 949333 6633లో చేయాలి.

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు



క్రీడాకారులతో రాష్ట్ర బాక్సింగ్ సంఘం గౌరవాధ్యక్షుడు నరసింగరావు

గాజువాక, జనవరి 1: డిల్లీలో ఈ నెల మూడు నుంచి ఆరో తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సోమవారం గాజువాకలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం గౌరవాధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు అభినందించారు. రాష్ట్రం నుంచి 150 మంది క్రీడాకారులు ఈ పోటీలకు ఎంపికవ్వగా, విశాఖ నుంచి 20 మంది హాజరవుతున్నారన్నారు. క్రీడాకారులకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గంటా నూకరాజు, ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, వెంకట్, ఆనంద్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

WANTED

★ సువర్ణభూమి సంస్థలో పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు హౌస్ వైఫ్స్, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. మంచి ఇన్సెంటివ్ + కమీషన్ కలదు. కోటీశ్వరులు అవ్వాలనుకునే వారికి మంచి అవకాశం. సంప్ర: 9666282005

AJV_11498

CHANGE OF NAME

★ I, Sandrana Ravi, S/o Sandrana Narasimha Rao, R/o D.No.6-60-12, Sramika Nagar, MVR College Road, Vishakapatnam, Andhra Pradesh-530026. Changed my Surname from Sundrana Ravi (Old Name) to Sandrana Ravi (New Name) S/o Sandrana Narasimha Rao for all purposes.

AJH-01388

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

For Advertisement Contact :
9963231176, 9966165093

ప్రభుత్వం దిగిరాకుంటే ఉద్యమం ఉధృతం

» సమగ్ర శిక్ష ఉద్యోగులు హెచ్చరిక



పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు

కంచరపాలెం, జనవరి 1: సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం ప్రకటన చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తా జేఏసీ జిల్లా నాయకులు పుండరీ కాక్ష, గణపతిరావు హెచ్చరించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారంతో 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సోమవారం సీఎం జగన్‌కు పోస్టుకార్డులను రాసి పంపించారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా తమకు ఇచ్చిన హామీలు ప్రభుత్వానికి కనిపించలేదా అంటూ నినాదాలు చేశారు. అనంతరం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్, ఎల్ఐసీ కూడలి మీదుగా నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులపై ప్రభుత్వం చిన్నిచూపు దుర్మార్గమన్నారు. వీరి సమ్మెతో విద్యావ్యవస్థ కార్యకలాపాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యంగ్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి గుణపాఠంచెబుతామని హెచ్చరించారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో మార్గశిర పూజలు

» భక్తుల రద్దీ



అలంకరణలో అమ్మవారు

జగదాంబ కూడలి, జనవరి 1: మార్గశిర మాస ఉత్సవాలు పురస్కరించుకుని సోమవారం కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలకు భక్తులు బారులుతీరారు. ఉచిత దర్శనాలతో పాటు రూ. 500,200,100 టికెట్ల దర్శనాల క్యూలైన్లు కిటకిటలాడాయి. ప్రధాన ద్వారం నుంచి టౌన్ కొత్తరోడ్డు వరకు లైన్లలో భక్తులు బారులు తీరారు. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి సోమవారం నిర్వహించిన త్రికాల పంచామృతాభిషేక సేవలో 62 మంది భక్తులు పాల్గొన్నారు. జగన్నాథ స్వామి ఆలయం వద్ద మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణకార్య క్రమం నిర్వహించారు. ధర్మ ప్రచార మాసోత్సవాల్లో బాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.



క్యూలో భక్తులు

ఎక్కడ చూసినా చెత్తాచెదారమే..

» దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు

» రోడ్డుపైకి వచ్చేస్తున్న వైనం



డాబాగార్డెన్స్ పోస్టాఫీస్‌వీధిలో చెత్త కుప్పలు

డాబాగార్డెన్స్, జనవరి 1: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె చేస్తున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. దీంతో దుర్గంధం వ్యాపిస్తోంది. జీవీఎంసీ పరిధి 31వ వార్డులోని డాబాగార్డెన్స్, సెంటర్‌పాయింట్ జంక్షన్, పోస్టాఫీస్ రోడ్డు తదితర ప్రాంతాల్లోని రాకపోకలు సాగించే వాహనదారులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. డంపర్‌బిన్‌లు చెత్త నిండిపోయి రోడ్డుపైకి వచ్చేస్తోంది. సాయంత్రం వేళలో ఈ సమస్య మరింత జటిలంగాతయారైంది. దోమలతో పాటు వివిధ క్రిమికీటకాలు వృద్ధి చెందడంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. విష జ్వరాలు ప్రబలుతాయని భయం వ్యక్తంచేస్తున్నారు.

జనసేన, టీడీపీ ఉమ్మడి విజయానికి కృషి

» ఉత్తర నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి ఉషాకిరణ్



నూతన సంవత్సర వేడుకల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు

సీతమ్మధార, జనవరి 1: సీతమ్మధారలో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యకులు అడబాల లక్ష్మీ శ్రీనివాస్, మురళి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను పరిక్షించుకుంటాం

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 12: పోరాటాలతోనే స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1,054వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక పోరాటాలను అణచివేసేందుకు ఎన్ని కుట్రలు పన్నినా నేలకు కొట్టినా బంతిలా కార్మికులు ఉవ్వెత్తున పైకి లేస్తారన్నారు. నాయకుడు యు.రామస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఉక్కు పరిరక్షణ కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలన్నారు. నాయకులు జె.అయోధ్యరామ్, కేఎస్ఎన్ రావు, వరసాల శ్రీనివాస రావు, గంగవరం గోపి, పరంధామయ్య, బోసుబాబు, వి.ప్రసాద్ పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

సీతమ్మధార, జనవరి 1: సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ రాజు కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంచారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.వీకేపీసీపీఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ, వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్ల శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మరెడ్డి, సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, చల్లా రజని ఈశ్వరరావు, కంటిపాము కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు

» జ్ఞానాపురం, కంచపాలెంలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



జ్ఞానాపురం రైల్వే స్టేషన్ కూడలి ఏర్పాటు చేసిన వేగ నిరోధం



ఎర్నిమాంబ ఆలయం వద్ద నిర్మిస్తున్న స్పీడ్ బ్రేకర్

జ్ఞానాపురం, జనవరి 1: కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపడుతున్నారు. మర్రిపాలెం నుంచి కంచరపాలెం, జ్ఞానాపురం రహదారిలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలు, కళాశాలలు, ఆలయాల ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే జ్ఞానాపురం రైల్వే స్టేషన్ కూడలి, ఎర్నిమాంబ దేవాలయాల వద్ద ఇటీవల జీవీఎంసీ అధికారులతో కలసి స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కొన్నినెలలుగా బీఆర్‌టీస్ రహదారిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మధ్య దారిలో ద్విచక్రవాహనాలు, ఆటోలు ప్రయాణించకుండా ఫ్లెక్లీలు, ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

» నూతన సంవత్సరం పురస్కరించుకుని పూజలు

జ్ఞానాపురం, జనవరి 1: నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం జ్ఞానాపురం ఎర్నిమాంబ, వెంకటేశ్వరమెట్ట బల్లిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయాలను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. జ్ఞానాపురం పునీతపెతేరు దేవాలయంలో క్రైస్తవులు ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



జ్ఞానాపురంలో ఎర్నిమాంబ



కుమ్మరవీధి పోలమాంబ అమ్మవారు

వృద్ధాశ్రమంలో వితరణ



వృద్ధులకు అన్న వితరణ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

శ్రీ లక్ష్మీ సన్యాసిరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆళ్ల సతీష్‌బాబు ప్రేమసమాజంలో వృద్ధుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే బాషా, కేపీ రావు తదితరులు పాల్గొన్నారు.

పాతనగరంలో..

జగదాంబ కూడలి: నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ 30వ వార్డు కుమ్మరవీధి పోలమాంబ ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు జరిపారు. భద్రాది రామాలయం నుంచి తీసుకువచ్చిన అక్షితలను పూజారి భక్తులు అందజేశారు. దసపల్లా వద్ద శివాలయంలో భక్తులు నామార్చనలు, అభిషేకపూజలు చేశారు. వన్‌టౌన్ ఆంజనేయస్వామి, పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ ఆలయాలకు భక్తుల తాకిడి కనిపించింది. వన్‌టౌన్‌పోలీస్ స్టేషన్ పాత శివాలయం, ఎంబర్ మన్నారు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు భక్తులు వచ్చారు.

ఇసుక అమ్మకాలు బంద్

... 5వ పేజీ తరువాయి

నిర్మాణాలు చేపట్టే బిల్డర్లు శ్రీకాకుళం జిల్లా నుంచి ఇసుక తెచ్చుకుంటుండగా, చిన్నపాటి నిర్మాణదారులు మాత్రం ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడుతున్నారు. ప్రైవేటు వ్యాపారులు ఒడిశా నుంచి తీసుకువచ్చి అమ్ముతున్న ఇసుక అంత నాణ్యతగా ఉండదని పలువురు మేస్త్రీలు చెబుతున్నారు. అయినా టన్ను, రెండు టన్నులకు శ్రీకాకుళం వెళ్లలేక నగరంలో అందుబాటులో ఉన్న ఇసుక కొనుగోలు చేస్తున్నామని అంటున్నారు.

ఇసుక అమ్మకాలు లేకపోయినా యాడ్స్ తప్పనిసరి

ప్రభుత్వపరంగా నగరంలో ఇసుక అమ్మకాలు లేకపోయినా అధికార పార్టీకి చెందిన పత్రికకు గనుల శాఖ ప్రతి వారం క్రమం తప్పకుండా ప్రకటనలు (యాడ్స్) మాత్రం విడుదల చేస్తోంది. రవాణా చార్జీలతో కలిపి టన్ను ఇసుక భీమిలిలో రూ.1,160, విశాఖ తూర్పు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ, గాజువాక నియోజకవర్గాల్లో రూ.1,400, పెందుర్తి నియోజకవర్గంలో రూ.1,600 ధర నిర్ణయించినట్టు పేర్కొంది. నగరంలోని డిపోల్లో ఇసుక విక్రయించకపోయినా అధికార పార్టీ పత్రికకు ప్రకటనలు ఇవ్వడంపై నగరవాసులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. అసలు ఇసుక విక్రయాలకు సంబంధించి వారం వారం ప్రకటనలు ఇవ్వడమే విడ్డూరంగా ఉందంటున్నారు.

తెగ తాగేశారు

... 5వ పేజీ తరువాయి

రెస్టారెంట్లలో మరో గంట...అంటే ఒంటి గంట వరకు మద్యం సేవించడానికి అనుమతి ఇచ్చింది. అసలే నూతన సంవత్సర వేడుకలు..ఆపైన అర్ధరాత్రి వరకు తెరిచి వున్న మద్యం దుకాణాలు..ఇంకేముంది మందుబాబులు ఎడాపెడా మద్యం కొనుగోలు చేశారు. దుకాణాలు, బార్లు, స్టార్ హోటళ్లలో కలిపి ఆదివారం ఒక్కరోజే సుమారు పదిన్నర కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయించారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు 9,088 కేసులు మద్యం, 6,841 కేసుల బీరు అమ్ముడయ్యాయి. కాగా, శనివారం రూ.8 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. సోమవారం కూడా అమ్మకాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకూ విక్రయాలు జరుగుతాయి.

కైలాసగిరిపై అడ్వెంచర్ స్పోర్ట్స్

... 5వ పేజీ తరువాయి

చూసుకోవలసి ఉంటుంది. అయితే ఇలాంటి ప్రాజెక్టులు నడిపిన అనుభవం ఉన్నవారికే అవకాశం ఇస్తామని వీఎంఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. జిప్ లైనర్, స్కై సైక్లింగ్ ప్రాజెక్టులు చాలాకాలంగా ప్రతిపాదనల్లో ఉన్నాయని, వాటిని ఈ సారి పూర్తిచేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువస్తామని అంటున్నారు. ఈ ప్రాజెక్టులకు టెండర్లు సమర్పించేందుకు ఈ నెల 9వ తేదీ వరకు గడువు ఇచ్చారు.

వీసీ అంటే అంత చులకనా!?

... 5వ పేజీ తరువాయి

ఇన్‌చార్జి వీసీ పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలు క్యాంపస్‌లో ఉన్నాయి. దీనిపై ప్రస్తుత ఇన్‌చార్జి వీసీ కూడా సీరియస్‌గానే ఉన్నట్టు చెబుతున్నారు. తనకు తెలియకుండా ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఊరుకునే ప్రసక్తే లేదని పలువురు అధికారులకు ఇప్పటికే ఆమె గట్టిగా చెబుతున్నారు. ఇకపోతే, ఫెస్టివల్ నిర్వహణను పరిశీలించేందుకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నుంచి రెండు రోజుల్లో పరిశీలకుడు రానున్నారు.

ఫెస్టివల్‌కు 1,000 మంది విద్యార్థులు

బీచ్‌రోడ్డులోని ఏయూ కాన్వొకేషన్ హాలులో నిర్వహించనున్న సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌కు ఏపీ, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి వంటి రాష్ట్రాల నుంచి సుమారు వేయి మంది విద్యార్థులు హాజరవుతున్నారు. థియేటర్ ఆర్ట్స్, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్, డ్యాన్స్, లిటరరీ వంటి అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ఉంటాయి. ఫెస్టివల్‌కు హాజరవుతున్న విద్యార్థులు ఉండేందుకు అనుగుణంగా వర్సిటీలోని హాస్టళ్లను సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం విద్యార్థులు ముందుగానే సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నట్టు చెబుతున్నారు.

వీధులు చెత్తమయం

... 5వ పేజీ తరువాయి

ఉద్యోగులు ప్రధాన రహదారులు వరకూ శుభ్రం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశం మేరకు వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు ఒక రోజు బయటకు వచ్చి చీపుర్లు పట్టినా, అవన్నీ ఫొటోల పోజులకే పరిమితమయ్యాయి. ప్రస్తుతం నగరంలో అంటువ్యాధులు ఉన్నాయి. చాలామంది జలుబు, దగ్గు, జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ చెత్తను త్వరగా తరలించకపోతే ఇంకా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నేటి నుంచి నీటి సరఫరా కార్మికుల సమ్మె

పారిశుధ్య కార్మికుల సమ్మెకు మద్దతుగా నీటి సరఫరా కార్మికులు కూడా సమ్మె చేయాలని సోమవారం నిర్ణయించారు. వీరంతా మంగళవారం నుంచి విధులు బహిష్కరిస్తారని కార్మిక సంఘ నాయకులు తెలిపారు.

అంగన్‌వాడీల అలుపెరుగని పోరు

... 5వ పేజీ తరువాయి

ఉద్యోగులు మాదిరిగా రిటైర్‌మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలి. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి. పెండింగ్‌లో ఉన్న సెంటర్ల అద్దెలు చెల్లించాలి. లబ్ధిదారులకు నాణ్యమైన సరకులు అందించాలి. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి. వివిధ రకాల యాప్‌ల ఒత్తిడి నుంచి ఉద్యోగులకు విముక్తి కల్పించాలి.

ప్రభుత్వానికి పట్టకపోవడం దారుణం

వై.తులసి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు

అంగన్‌వాడీ సిబ్బంది గడిచిన 21 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం దారుణం. ప్రభుత్వం దిగి రాకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తాం. కేంద్రాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉంటాయో ప్రభుత్వ పెద్దలకు ఇప్పటికే అర్థం అయి ఉంటుంది. కేంద్రాల తాళాలు పగులగొట్టినంత సులభం కాదు ...పిల్లలను, లబ్ధిదారులను కేంద్రాలకు తీసుకురావడం, వారికి పోషకాహార సరుకులు పంపిణీ చేయడం. ఇప్పటికైనా మా ఉద్యోగాల్లో ఉన్న ఇబ్బందులను, కృషిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి.

తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులు

పి.మణి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు

ఏళ్ల తరబడి పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రోజుల తరబడి ఆందోళనలు చేస్తున్న ఉద్యోగులు మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు గురవుతున్నారు. ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికైనా నెరవేర్చాలి.

ఎస్‌డీవీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు



ఇసుకపల్లి.గణేశ్ కుమార్ రాజుకి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

మురళీనగర్, జనవరి 1 ; మురళీనగర్ బిర్లా జంక్షన్‌లోని ఎస్‌డీవీ కార్యాలయంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీదేవి కేబుల్ ఛానెల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ పి. సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఛానెల్ అధినేత ఇసుకపల్లి. గణేశ్‌కుమార్ రాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీదేవి అమ్మవారి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా గణేశ్‌కుమార్ రాజు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఎస్‌డీవీ సంస్థ సిబ్బంది, అతిథులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు

భీమునిపట్నం (రూరల్), జనవరి 1 : మండలంలోని ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు తయారు చేయించి, కొత్త ఏడాది సందర్భంగా అందజేశామని ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె. సన్యాసినాయుడు కె. మహాలక్ష్మి నాయుడు తెలిపారు. సోమవారం వారు ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయులకు ఎంఈఓ సంతకంతో కార్డులను రూపొందించి అందించామని, వాటిని మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో పంపిణీ చేశామని చెప్పారు.

పేరుకుపోయిన పూడిక



ఆరిలోవ, జనవరి 1 : జీవీఎంసీ తొమ్మిదో వార్డు సంజయ్‌గాంధీ కాలనీలోని ప్రధాన కాలువ పూడికతో నిండిపోయింది. కొన్ని నెలలుగా కాలువలో పూడికలు తీయకపోవడంతో వ్యర్థాలు, మురుగు పేరుకుపోయింది. దీంతో దోమలు వ్యాప్తి చెందడంతో పాటు విపరీతమైన దుర్వాసన వస్తోంది. కాలువకు ఆనుకుని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఉండడంతో పలువురు దుర్వాసన భరించలేక అవస్థలు పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కాలువలోని పూడికతీతకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న డీఈఓ చంద్రకళ

మధురవాడ, జనవరి 1 : పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను మధురవాడ ఆర్జేడీ కార్యాలయంలో విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జ్యోతికుమారి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దు శ్రీను, నాగేశ్వరరావు, కన్వీనర్ డి. గోపీనాథ్, ప్రభాకర్, ఫణి, మురళీ పాల్గొన్నారు. అలాగే జిల్లా క్షయ నివారణ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఆపస్ ఆధ్వర్యంలో...

పద్మనాభం : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) నూతన క్యాలెండర్‌ను డీఈఓ చంద్రకళ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు గోపీనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు అచ్చిబాబు, కరుణ్‌కుమార్, కోశాధికారి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అడివివరం పీఏసీఎస్ క్యాలెండర్ ..

సింహాచలం, జనవరి 1 : అడివివరం సహకార పరపతి సంఘం ముద్రించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం విశాఖ ఎయిర్ పోర్టులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, మాజీ అధ్యక్షుడు వరదా నరసింహమూర్తి, సభ్యులు ధర్మరాజు, కృష్ణంనాయుడు, ఈశ్వరరావు, అప్పలరాజు, గురునాథరావు, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా దుకాణ సముదాయం పనులు

సింహాచలం, జనవరి 1 : సింహగిరిపై కేంద్ర పర్యాటక శాఖ నిధులతో చేపట్టనున్న ప్రసాద్ పథకంలో భాగంగా ప్రస్తుతం ఉన్న దుకాణ సముదాయాన్ని తొలగించి, నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు ప్రస్తుత దుకాణ సముదాయం తొలగించి, బస్టాండ్ సమీపంలో పాదాలమ్మ,బంగారమ్మవార్ల ఆలయాలకు ముందున్న ఖాళీ స్థలంలో తాత్కాలిక దుకాణ సముదాయం ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు రూ.31 లక్షలు కేటాయించారు. కాంట్రాక్టర్ ఇప్పటికే పాత దుకాణాలు తొలగించి, పనులను ప్రారంభించారు. దుకాణ యజమానులు, వర్తక సంఘం ప్రతినిధులు పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తయ్యేలా సహకరిస్తున్నారు. వచ్చే నెల 3వ తేదీలోగా పనులు పూర్తి చేసి వ్యాపారులకు అందజేయనున్నట్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

సినిమా గైడ్

- **డెవిల్ :** జగదాంబ, వెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **బబుల్ గమ్ :** శరత్, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **సలార్ :** మెలోడి, సంగం, శారద, శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), లిఖిత(శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **పిండం :** మోహిని (గాజువాక)
- **ఆక్వామెన్ :** సుకన్య(గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **హాయ్ నాన్న :** మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), గణేష్ (తగరపువలస),

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 24, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 42, బెండకాయలు 54, పచ్చిమిర్చి 44, కాకరకాయలు 52, బీరకాయలు 54, ఆనపకాయలు 32, కాలీఫ్లవర్ 28, క్యాబేజ్ 20, క్యారెట్ 42, దొండకాయలు 52, బంగాళా దుంపలు 18, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 84, అల్లం (పాతది) 100, బరబటి 54, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 55, గోరుచిక్కుడు 44, దోస కాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 220, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 38 , ఆగాకర 84, పొటల్స్ 58, కీరదోస 24, కాప్సికమ్ 66, పొట్లకాయ (పెద్దది) 15, చేమదుంపలు 56, చిలగడదుంపలు 24 , కంద 50, దేముడు చిక్కుడు 50, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 60, బొప్పాయి 28, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	625
విజయనగరం	629
శ్రీకాకుళం	629

చికెన్ ధరలు

బ్యాగ్		
రైతు ధర	--	90
ఫారం ధర	--	110
విత్ స్కిన్	--	190
స్కిన్‌లెస్	--	200

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..

కార్యాలయాల్లో సందడి

భీమునిపట్నం/మద్దిలపాలెం/ఆరిలోవ, జనవరి 1 : తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. భీమిలిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు కేక్ కట్ చేశారు., ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కూడా వేడుకలు నిర్వహించారు.ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దంతులూరి వెంకట శివ సూర్యనారాయణరాజు (వాసురాజు) కేక్ కట్ చేసి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పంచిపెట్టారు. అలాగే నగరంలోని శివాపాలెంలో వంశీకృష్ణశ్రీనివాస్‌కు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



మద్దిలపాలెం : శివాజీపాలెంలో వంశీకృష్ణశ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ, జనసేన నాయకులు



ఆరిలోవ : పెదగదిలిలో క్యాంపు కార్యాలయం వద్ద అధికారులు, నేతలతో మేయర్ హరి వెంకట కుమారి



భీమిలి ఎంపీపీ వాసురాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాలు



ఎమ్మెల్యే ముత్తంశెట్టికి బొకే ఇస్తున్న నాయకులు

నిరుద్యోగులను మోసం చేసిన జగన్

» భీమిలి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి సందీప్



నిరసన వ్యక్తం చేస్తున్న సందీప్, తదితరులు

మధురవాడ, జనవరి 1 : జాబ్ క్యాలెండర్ పేరుతో ముఖ్యమంత్రి జగన్ నిరుద్యోగులను మోసం చేశారని జనసేన భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ విమర్శించారు. సోమవారం మిథిలాపురి వుడా కాలనీలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జనసేన వార్డు అధ్యక్షుడు నాగోతి నరసింహనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిన సీఎం ఇంతవరకు ఎన్ని పోస్టులు భర్తీ చేశారని ప్రశ్నించారు. ఉద్యోగులకు 1న జీతాలు అందడం లేదని, ప్రత్యేక హోదా రాలేదని, రాష్ట్రంలో అభివృద్ధి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్. కృష్ణయ్య, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు

» సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె
» ప్రజా సంఘాల నాయకుల స్పష్టీకరణ

భీమునిపట్నం, జనవరి 1 : అంగన్‌వాడీల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు కోరారు.సోమవారం కృష్ణాకాలనీలో వున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలను ఆయన కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమ్మె ప్రారంభించి 21 రోజులవుతున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు.జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్‌వీఎస్ కుమార్ మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా పరిగణించాలన్నారు. సీపీఎం జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం మొండివైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాగా ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ధర్నా సాయంత్రం వరకూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల వర్కర్స్ అండ్ హెల్పర్లు యూనియన్ భీమిలి ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు కె. వెంకటలక్ష్మి, నాయకులు పద్మ, అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, కొవ్వాడ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



భీమిలిలో మాట్లాడుతున్న సీపీఎం కార్పొరేటర్ గంగారావు

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

మధురవాడ : వారం రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏడో వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ అన్నారు. మధురవాడలోని ద్రోణంరాజు సత్యనారాయణ కల్యాణ మండపం వద్ద సమ్మెలో ఉన్న కార్మికులను కలిసి ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమ్మెను పట్టించుకోకపోవడంతో వీధుల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి విపరీతమైన దుర్గంధం వస్తోందన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలతో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిళ్లా వెంకటరావు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శివాజీ, సూర్యప్రకాశరావు, పోతిన బుజ్జి, నాయుడు, పాల్గొన్నారు.



ఎంవీపీలో పోలీసుల అదుపులో కార్మికులు

ఎంవీపీ కాలనీ : మున్సిపల్ కార్మికులపై నిర్బంధం ఆపి, సమస్యలను పరిష్కరించాలని జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఎంవీపీ లాసెన్స్ బేకాలనీ వద్ద వాహనాల నిలుపుదల చేసే యార్డ్ వద్ద వాహనాలు బయటకు రాకుండా కార్మికులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారిని బలవంతంగా తరలించి, బ్యారెక్స్ వద్ద నిర్బంధించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. కృష్ణారావు, సహాయ కార్యదర్శి జేఆర్ నాయుడు మాట్లాడుతూ వారం రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు.అక్రమ అరెస్టులు ఆపాలని, జగన్‌మోహన్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కుమారి, శ్రీను, విజయ, కొండమ్మ, చెల్లయ్యమ్మ, గోపి, బేబీ, అనిల్ పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో పూజలు

వెంకోజీపాలెం/ఆరిలోవ, జనవరి 1 : ఎంఎంటీసీ కాలనీలోని త్రిమూర్తిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి పూజ నిర్వహించుకునే భక్తులకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈమేరకు అర్చకుడు వెంకటాచార్యులు స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించి, పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి సావిత్రి, కోశాధికారి సుబ్బారాయుడు, మేనేజర్ సన్యాసిరావు పాల్గొన్నారు. అలాగే భానునగర్ సీయోను మందిరంలో ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ వంక శివశంకర్ లాజరస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆరిలోవలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పెదగదిలిలోని కాశీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర ఆలయానికి భక్తులు అధికంగా తరలివచ్చి పూజలు, అభిషేకాలు జరిపారు. అలాగే చినగదిలి నార్త్ షిర్డీసాయి ఆలయంలోనూ భక్తులు పూజలు నిర్వహించారు.

విద్యా సంస్థలకు ఔషధ మొక్కలు పంపిణీ



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న గ్రీన్ క్లైమేట్ సంస్థ ప్రతినిధులు


ఎంవీపీ కాలనీ, జనవరి 1 : పండ్లు, ఔషధ మొక్కలు, పక్షులు గూళ్లు పెట్టుకునే చెట్ల నారును గ్రీన్ క్లైమేట్ స్వచ్ఛంద సంస్థ సోమవారం విద్యా సంస్థలకు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం మాట్లాడుతూ ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల, ఎస్‌వీవీపీ డిగ్రీ కళాశాలలో గుంటూరు మిర్చి, రాజమండ్రి వంకాయ, టమోటా, గుత్తి వంగ, బంతి నారు, ఉల్లినారు వంటివి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కాసు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

గ్యాంగ్ రేప్ నిందితులపై పోక్సో కేసు పెట్టాలి : కేవీపీఎస్

భీమునిపట్నం, జనవరి 1 : నగరంలోని నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో 17 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని రాష్ట్ర కేవీపీఎస్ ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మినీ స్టేడియం సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో చట్టాలను కఠినంగా అమలు చేయకపోవడం వల్లే తరచూ ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. అత్యాచారానికి పాల్పడిన వారికితో పాటు ప్రోత్సహించిన వారిపై కూడా కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కోరాడ కృష్ణవేణి, పెంటపల్లి రామలక్ష్మి, చిరుకోట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరకుల పంపిణీపై డీసీఎస్ఓ ఆరా

వెంకోజీపాలెం, జనవరి 1 : రేషన్ సరకుల పంపిణీని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి సూర్యప్రకాష్ సోమవారం పరిశీలించారు. ఈమేరకు ఆయన వెంకోజీపాలెంలోని కేఆర్ఎం కాలనీని సందర్శించారు.వాహనాల వద్ద సరకులు తీసుకుంటున్న లబ్ధిదారులతో మాట్లాడి కందిపప్పు సరఫరా గురించిఆరా తీశారు. ఆయనతో పాటు ఆ శాఖాధికారులు ఉన్నారు.



సరకుల పంపిణీని పరిశీలిస్తున్న డీసీఎస్‌వో

'అలుమ్ని కనెక్ట్' న్యూస్ లెటర్ ఆవిష్కరణ

వెంకోజీపాలెం, జనవరి 1 : ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా తీర్చిదిద్దిన న్యూస్ లెటర్ 'అలుమ్ని కనెక్ట్'ను సోమవారం ఆ సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థుల సంఘం నిర్వహించే పలు కార్యక్రమాలతో దీన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ డాక్టర్ ఇ. శంకరరావు, అధ్యక్షుడు ఆచార్య బీల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

శేరిఖండంలో సామూహిక కుంకుమార్చనలు



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

పద్మనాభం,జనవరి 1 : మండలంలోని శేరిఖండంలో విశాఖ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా సోమవారం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. గ్రామంలోని పుప్పాల అప్పన్నబాబు, ఆదినారాయణ ఇంటి ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అమ్మ వారి విగ్రహాన్ని నిలిపి వేద పండితులు గణేశ పూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి విశేష పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావు, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సూపరింటెండెంట్ తిరుమలేశ్వరరావు, సీనియర్ సహాయకుడు శ్రీనివాసరావు, పద్మనాభం దేవస్థానం ఈఓ నానాజీబాబు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

పెదవాల్తేరు/పద్మనాభం రూరల్/ఆరిలోవ, జనవరి 1 : అయోధ్యలోని భవ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను జోడుగుళ్లపాలెంలోని భక్తులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాతరాజ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు, 9వ వార్డు అధ్యక్షుడు ఉమ్మిడి పోలరాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పద్మనాభంలోని అనంతవరం, పెంట, కొవ్వాడ, గంధవరం, బాందేవుపురం, తునివలస, రెడ్డిపల్లి గ్రామాల్లోనూ ఇంటింటికి వెళ్లి బీజేపీ నాయకులు నిర్వహకులు అందజేశారు. ఆరిలోవలోని ఆదర్శనగర్‌లో 450 కుటుంబాలకు అక్షింతలు అందజేశారు.

IDBI BANK LTD — రిటైల్ అస్సెట్స్ సెంటర్ సిరిపురం, విశాఖపట్నం-530003 — స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

పట్టిక IV-A (నియమావళి రూలు 8(6) చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఐడిబిఐ బ్యాంక్** ఈ దిగువ తెలిపిన **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించబడిన బకాయి మొత్తమును వసూలు చేయుట కొరకు ఐడిబిఐ బ్యాంక్** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/ భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ అధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఏలా ఉన్నది అలానే" మరియు "ఎట్టి పునర్విమర్శనకు మరియు ఫిర్యాదు లేని"** అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా దిగువ తెలిపిన **ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఈ నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు** క్రింద తెలుపబడినవి. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా వెబ్‌సైట్ : **www.bankeauctionwizard.com** నందు అమ్మకం జరుగును.

1) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) ఋణగ్రహీత(ల) పేర్లు: శ్రీ వెంకటరావు రెడ్డిపల్లి, # 2-70, మింధి గ్రామం, బి.హెచ్.పి.వి.పోస్ట్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530012. **వేరొక ఐరునామా:** హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, గాంధీగ్రామ్ పోస్ట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005, **వేరొక చిరునామా:** మొదటి అంతస్తు, ప్లాట్ నెం.17, హిందూజ నగర్, సర్వే నెం. 19/2, అప్పికొండ గ్రామ పంచాయితీ, పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005, **2) శ్రీమతి వరలక్ష్మి రెడ్డిపల్లి,** # 2-70, మింధి గ్రామం, బి.హెచ్.పి.వి.పోస్ట్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530012. **3) శ్రీ కంబాల గంగాధరరావు,** ఇయంపి నెం.72-4-ఎ632, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్, హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, గాంధీగ్రామ్ పోస్ట్, విశాఖపట్నం, **వేరొక చిరునామా:** క్యు నెం. 707 ఎ, సింధియా న్యూ కాలనీ, గాంధీగ్రామ్ పోస్ట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530005 (అకౌంట్ నెం. 816675100005838). **డిమాండ్ నోటీసు తేది: 22-12-2007, స్వాధీనత తేది: 03-03-2009, బకాయి మొత్తం: తేది 22-12-2007 నాటికి రూ. 6,14,547/- (అక్షరాల ఆరు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) +** తేది: 23-12-2007 నుండి వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి. (ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును). **ఆస్తి వివరములు :** విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రేషన్, అప్పికొండ గ్రామ పరిధి, అప్పికొండ పంచాయితీ, హిందూజ నగర్, సర్వే నెం. 19/2లోని ప్లాట్ నెం.17తో గల మొత్తం 166.60 చ॥గ॥లు లేదా 139.349 చ॥మీ॥ల విస్తీర్ణంలో 83.3 చ॥గ॥లు లేదా 69.649 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం వెంకటరావు రెడ్డిపల్లి గారికి చెందినది. **(రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3150/2006 ప్రకారం) మొత్తం ఆస్తినకు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.16, **దక్షిణం:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.18, **ఉత్తరం:** ఇసారపు కుమారి మరియు ఇతరులకు చెందిన భూమి. **కొలతలు: తూర్పు:** 30' అ॥లు లేదా 9.14 మీ॥లు, **దక్షిణం:** 50' అ॥లు లేదా 15.24 మీ॥లు, **పడమర:** 39' అ॥లు లేదా 9.14 మీ॥లు, **ఉత్తరం:** 50' అ॥లు లేదా 15.24 మీ॥లు.

రిజర్వు ధర : రూ.8,05,495/- ధరావత్తు : రూ.80,549/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

2) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) మెస్సర్స్ యస్‌పి ట్రేడర్స్, # 6-20-20/3, ఈస్ట్ పాయింట్ కాలనీ, లాసన్స్‌బే కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017, **2) మెస్సర్స్ యస్‌పి ట్రేడర్స్,** # 6-15-33/ఎ, చినవాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017, **3) శ్రీ యామిజె విజయరామ శరత్‌వర్మ, తండ్రి: వైవి ప్రసాద్,** 10-04-1/5బి, సత్తయ్యపేట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535002. **4) శ్రీ యామిజె విజయరామ శరత్ వర్మ,** # 6-20-20/3, ఈస్ట్‌పాయింట్ కాలనీ, లాసన్స్ బే, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-533017. (అకౌంట్ నెం. 003165110000949; 003167320000277; 00316722000029). **డిమాండ్ నోటీసు తేది: 07-07-2022, స్వాధీనత తేది: 27-09-2022, బకాయి మొత్తం: తేది. 31-05-2022 నాటికి రూ. 21,32,876.07 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పైరెండు వేల ఎనిమిదివందల డెబ్బై ఆరు రూపాయలు మరియు ఏడు పైసలు మాత్రమే) +** తేది: 31-05-2022 నుండి వర్తించు వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి (ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును. **ఆస్తి వివరములు:** విజయనగరం జిల్లా, విజయనగరం యస్‌ఆర్‌ఓ, విజయనగరం మునిసిపాలిటీ, వంటిటాడి అంగ్రహారం గ్రామము, యస్.నెం.115/7 నందు 244 చ॥గ॥లు స్థలము యామిజె విజయరామ శరత్ శర్మ గారికి చెందినది (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 522/2018 ప్రకారం), హద్దులు: తూర్పు: ఎగిక్యూటెంట్ యొక్క మిగిలిన ఖాళీస్థలము, పడమర: శ్రీనాథ విజయలక్ష్మి యొక్క ఆస్తి, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: చెరువు.

రిజర్వు ధర : రూ.28,51,000/- ధరావత్తు : రూ.2,85,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, ఉ॥గం॥11.30 ని॥ల నుండి మ॥గం॥12.30 ని॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

3) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) శ్రీ జంపల ఉమా కిరణ్, తండ్రి: జె. వెంకట శివప్రసాద్, డి.నెం. 10-53-247, ఇడబ్ల్యుయస్ 23-5, రామ్‌నగర్, విశాఖపట్నం-530002. 2) శ్రీమతి జంపల అనిత, భర్త: ఉమా కిరణ్, డి.నెం. 10-53-247, ఇడబ్ల్యుయస్ 23-5, రామ్‌నగర్, విశాఖపట్నం-530002. 3) శ్రీ పిన్నంరాజు బుచ్చి వెంకట సత్య చంద్ర శ్రీనివాస్ రాజు, తండ్రి: సత్యనారాయణ రాజు, ప్లాట్ నెం. 301, అశోక్ అపార్ట్‌మెంట్స్, విశాలాక్షి నగర్, విశాఖపట్నం (అకౌంట్ నెం. 031675100019196). డిమాండ్ నోటీసు తేది: 01-08-2011, స్వాధీనత తేది: 14-02-2012, బకాయి మొత్తం: తేది. 31-07-2011 నాటికి రూ. 61,42,698/- (అక్షరాల అరవై ఒక్క లక్షల నలభై రెండు వేల ఆరు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది: 01-08-2011 నుండి వర్తించు వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి. (ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును).
ఆస్తి వివరములు : యలమంచిలి-531055, యస్ రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం. 81-4లోని 1790.80 చ॥గ॥లు సమానమైన 1497 చ॥మీ॥ల స్థలంలో రెండంతస్తుల భవనం జంపాల ఉమాకిరణ్ గారికి చెందినది. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 4402/2010 ప్రకారం). హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: కలిగట్ల పెద సూర్యారావుగారి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపన నరసింహమూర్తిరాజు మరియు వేదుల మంగ మొదలగు వారి భూమి.

రిజర్వు ధర : రూ.79,13,923/- ధరావత్తు : రూ.7,91,392/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, మ॥12.00 గం॥ల నుండి మ॥1.00 గం॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

4) ఋణగ్రహీత(లు) పేర్లు : 1) శ్రీ చంద్రమౌళి పాణిగ్రహి, చిరునామా: ఫ్లాట్ నెం.: 303, స్కైలార్క్ సఫైర్ నెస్ట్, ఎడిజె బిఈఎమ్ఎల్ టౌన్‌షిప్, న్యూ తిప్పాంద్ర పోస్టు, జగదీష్‌నగర్, బెంగళూరు-560075, **మరొక చిరునామా:** శాస్కెన్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ లిమిటెడ్, లీడ్ ఇంజనీర్, ఎంప్లాయ్ కోడ్: 202202, బెగ్‌మానే టెక్ పార్క్, సివి రామన్ నగర్, బెంగళూరు-560093, **మరొక చిరునామా:** ఎస్.నెం.201/11, ఐక్కన్న పాలెం రోడ్డు, రేవెళ్ళపాలెం, మధురవాడ, విశాఖపట్నం, **మరొక చిరునామా:** నింబిల్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 49-24-62, 3వ అంతస్తు, కోస్టల్ హార్డ్‌వేర్ పైన, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016. **2) శ్రీమతి అనిత పాణిగ్రహి,** ఫ్లాట్ నెం.: 303, స్కైలార్క్ సఫైర్ నెస్ట్, ఎడిజె బిఈఎమ్ఎల్ టౌన్‌షిప్, న్యూ తిప్పాంద్ర పోస్టు, జగదీష్‌నగర్, బెంగళూరు-560075, **3) శ్రీ జరజపు కిరణ్ కుమార్, తండ్రి: జె.ఈశ్వర్,** 19-10/1, చిన్న గదిలి, విశాఖపట్నం-530040. **(అకౌంట్ నెం. 031675100011723). డిమాండ్ నోటీసు తేది: 05-08-2011, స్వాధీనత తేది: 14-02-2012,**
బకాయి మొత్తం: తేది. 04-08-2011 నాటికి రూ. 47,36,806/- (అక్షరాల నలభై ఏడు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే) + తేది: 04-08-2011 నుండి వర్తించు వడ్డీ ప్లస్ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥వి. (ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఏవైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును).
ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, మధురవాడ రిజిస్టర్ ఆఫీస్ మరియు ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం రూరల్ మండలం,మధురవాడ గ్రామం, రాపులపాలెం కుగ్రామం, సర్వే నెం.201/11 నందలి 600 చ॥గ॥లు లేదా 482.16 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యాపదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: గెడ్డ, దక్షిణం: ఐక్కన్న పాలెం రోడ్డు, పడమర: 10 అ॥ల రోడ్డు, ఉత్తరం: గుణ్ణం సూరిబాబు యొక్క ఖాళీ స్థలం.

రిజర్వు ధర : రూ.2,00,00,000/- ధరావత్తు : రూ.20,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 25-01-2024, మ॥గం॥12.30 ని॥ల నుండి మ॥గం॥1.30 ని॥ల వరకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-01-2024, సాయంత్రం 04.00 గం॥ల వరకు

వేలం యొక్క నియమ నిబంధనలు: (1) వేలంను బ్యాంకు వారి అనుమతి పొందిన సర్వీసు ప్రొవైడర్ **M/s ANTARES SYSTEMS LIMITED,** వారి వెబ్ పోర్టల్ **https:www.bankeauctionwizard.com** ద్వారా జరుపబడును. ఆన్‌లైన్ ఇవేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలతో ఇ-వేలం టెండరు పత్రము వెబ్‌సైట్ **www.bankeauctionwizard.com** లో లభించును. లేదా ఏదైనా ఇతర సహాయం కొరకు **ఇ-మెయిల్ చిరునామా: nirmala.yeleti@idbi.co.in, chintada.rao@idbi.co.in, sushmitha.b@antaressystems.com/marina.j@antaressystems.com** మరియు ఫోన్: 080-45982100, 8951944383 / 9686196751, **www.bankeauctionwizard.com, M/s ANTARES SYSTEMS LIMITED,** # 137/3, హగ్గేసు, కంగేరి, బెంగుళూరు మైసూర్ రోడ్, కెయమ్‌యస్ కోచ్ బిల్డర్స్ ఎదురు, బెంగుళూరు-560060 వారి ని సంప్రదించవలెను. (2) అనుమతి గల యూజర్ ఐడి / పాస్‌వర్డ్ & డిడి/పే ఆర్డర్ **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్ పేరున విశాఖపట్నంలో** చెల్లుబాటు అయ్యేటట్లుగా లేదా **RTGS** లేదా **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్, రిటైల్ అసెట్ సెంటర్, విశాఖపట్నం వారి అకౌంట్ నెం. 0313700010793, IFSC Code: IBKL0000031** ద్వారా చెల్లించిన ఋజువు గల బిడ్డరు మాత్రమే ఇ-వేలంలో పాల్గొనుటకు అర్హులు. (3) విజేత బిడ్డరు ధరావత్తు సొమ్ము (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరుకు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏవిధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారి గారు బిడ్ ధర అనుమతించిన వెంటనే, విజేత అయిన బిడ్డరు వేలం పూర్తి అయిన రోజున, ధరావత్తు సరిచూసుకొని అమ్మకం ధరకు 25% విలువ అగునట్లు సొమ్ము చెల్లించవలెను. మిగిలిన 75% సొమ్మును అధీకృత అధికారి గారు వ్రాతపూర్వకంగా అనుమతించిన తేదీలోగా లేదా అమ్మకం తేదీ నుండి 15 రోజులలోగా పూర్తిగా చెల్లించవలెను. లేనిచో ధరావత్తు & అప్పటివరకు చెల్లించిన సొమ్ములు ఈయబడదు. దీనికి ఏవిధమైన ముందస్తు నోటీసు ఇవ్వబడదు. ఒకవేళ అమ్మకం నియమ నిబంధనలు అనుసరించుటలో విఫలమైన లేదా ఏదైనా తప్పుచేసినా, సదరు విఫలత చెందిన బిడ్డరుకు సదరు ఆస్తి పై గాని లేదా తదుపరి దానిని అమ్మగా వచ్చు సొమ్ములో భాగంపై గాని హక్కు లేదు. (4) విక్రయం బ్యాంకు ధృవీకరణకు లోబడి ఉంటుంది. (5) మొత్తం వేలం అమ్మకం సొమ్మును విజేత బిడ్డరు ద్వారా రాబట్టిన వెంటనే అధృకృత అధికారి గారు సదరు చట్టంలోని నియమముల ప్రకారం అమ్మకపు నిర్ధారణ పత్రమును జారీచేసెదరు. సదరు అమ్మకం నిర్ధారణ పత్రము జారీచేసిన వెంటనే అమ్మకం పూర్తియగును. అమ్మకం నిర్ధారణ పత్రము రిజిస్ట్రేషన్ గురించి అధీకృత అధికారి గారి ఏ బాధ్యత లేదు. అమ్మకపు ధృవపత్రం రిజిస్ట్రేషన్ చేసుకొను బాధ్యత బిడ్డరు పై ఉన్నది. ఇది అతడు/ ఆమె ఇష్టం పై ఆధారపడి ఉన్నది. (6) విజేత అయిన బిడ్డరు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, అయిన ఖర్చులు మొ॥ అన్ని అమ్మకపు ధృవపత్రం రిజిస్ట్రేషన్ కొరకు భరించవలెను. ఇది అతడు / ఆమె ఇష్టంపై ఆధారపడి ఉన్నది. విజేత బిడ్డరు, స్టాట్యూటరీ బకాయిలు/టాక్సులు/ఛార్జీలు/ఫీజులు కూడా చట్ట ప్రకారం మరియు ఇన్‌కంట్యాక్స్ చట్టాల ప్రకారం చెల్లించవలెను మరియు విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలు, నిర్వాహణ ఛార్జీలు (ఖర్చులు) మరియు ఇతర సేవల ఖర్చులు కూడా భరించవలెను. సదరు ఆస్తుల గురించి మరియు చెల్లించవలసిన స్టాట్యూటరీ బకాయిలు / ట్యాక్సులు, ఫీజు, విద్యుత్ ఛార్జీలు నిర్వహణ ఖర్చులు మొదలైనవి పై ఆస్తికి సంబంధించిన అన్నింటి గురించి ముందుగానే విచారణ చేసుకోవలెను. (7) అధీకృత అధికారి గారికి ఏదైన టెండరు లేదా బిడ్, ఏదైనా అన్ని ఆఫర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు ఏ కారణం తెలుపకుండా వేలం రద్దు చేయుటకు లేదా వేలం ఆపుటకు లేదా వాయిదా వేయుటకు మరియు అమ్మకం నియమ నిబంధనలు మార్పు చేయుటకు మొ॥ అన్నిటిపై పూర్తి అధికారం కలదు. (8) సెక్యూర్డు క్రెడిటార్ **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అది అలానే" మరియు "ఎట్టి పునర్విమర్శనకు మరియు ఫిర్యాదులేని"** ప్రాతిపదికన పైన తెలిపిన ఆస్తులు విక్రయించబడతాయి. (9) ఔత్సాహిక బిడ్డర్లు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సులు మరియు టైటిల్ గురించి పరీక్షించుకొనుటకు / విచారించుకొనుటకు / తెలుసుకొనుటకు పూర్తి స్వతంత్ర్యం కలదు. బిడ్డు సమర్పించిన బిడ్డరుకు సదరు ఆస్తి స్థితిగతులు, తగిన పత్రములు, సమాచారం మొదలగు వాటి గురించి పూర్తిగా తెలియునని భావించబడును. బిడ్డరు ఆస్తిని దాని పరిసరాలు మొ॥ అన్ని బిడ్ సమర్పణకు ముందుగా పరీక్షించుకుని తృప్తి చెందినట్లుగా నిర్ణయించబడును. కావున బిడ్ సమర్పించే ముందు ఆస్తిని పరిసరాలను, అన్ని పత్రములను, స్వంత ఖర్చులతో స్వయంగా పరీక్షించుకొని బిడ్డర్లు వేలం బిడ్ సమర్పించి వేలం నందు పాల్గొనవలెను. బిడ్డరు అతడు / ఆమె ఆస్తుల పత్రములు, పేర్లు, వివరములు, పరిమాణం, లక్షణాల అమ్మకం కొరకు సమర్పించిన ఆఫరు స్వీకరించిన లేదా / అంగీకరించినచో అది బదిలీ చేయుటకు వీలు లేదు. (10) ఆఫర్ అమ్మకానికి స్వీకరించబడినది లేదా ఆమోదించబడినది లేదా బదిలీచేయబడదు. (11) ఈ విషయానికి చెందిన ఏవైనా వివాదాలు విశాఖపట్నంలోని న్యాయస్థానాల పరిధిలోకి మాత్రమే వస్తాయి. (12) పైన తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూలు 9(1) ప్రకారం ఈ పత్రికా ప్రకటన **"15 రోజుల నోటీసు"**గా ఇందుమూలముగా ప్రచురించడమైనది మరియు జారీచేయబడినది. (13) **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్, రిటైల్ అస్సెట్స్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం, ఫోన్: 0891-2871940 / 41 / 49 వారికి ముందుగా తెలిపి తేది.18-01-2024 (గురువారం), ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 3.00 గం॥ల** వరకు ఆస్తులను తనిఖీ చేసుకొనవచ్చును.

తేది : 28-12-2023, ప్రదేశం : విశాఖపట్నం — అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.